SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd: No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 317

కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ వారి
• బసంత కుసుమాకర రస •
మూత్ర వ్యాధులకు వార్ధక్య సంబంధమైన వ్యాధులకు వాడింపజేయుడు
కవిరాజ్ ఎన్. ఎన్ సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19. లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా—1

విజయవాడ, బుధవారం 23-2-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

వియత్నాం సమస్యా పరిష్కారానికి జెనీవా ఒప్పందమే ఉత్తమ ప్రాతిపదిక

అమెరికా ఉపాధ్యక్షునికి ప్రధాని శ్రీమతి ఇందిర స్పష్టీకరణ

హంఫ్రీతో చర్చలపై లోక్‌సభలో ప్రకటన: భారత్ సహాయాన్ని అర్థించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

వియత్నాం సంఘర్షణ విస్తరించే ప్రమాదంపై భారతదేశం ఆందోళనను అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హంఫ్రీకి తాము తెలియజేసినట్లు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఈ సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలనీ, ఇందుకు జెనీవా ఒప్పందం మంచి ప్రాతిపదికగా ఉండగలదనీ కూడా తాము శ్రీ హంఫ్రీకి తెలియజేశామన్నారు.

ఢిల్లీలో శ్రీ హంఫ్రీ పర్యటనను గురించి శ్రీమతి గాంధి ఒక ప్రకటన చేస్తూ పై విధంగా చెప్పారు.

ప్రధానమంత్రి తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: "శ్రీ అవరెల్ హారిమన్‌తోను, ఇతర అధికారులతోను కలిసి అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రీ యీ నెల 16 వ తేదీ సాయంకాలం ఢిల్లీకి వచ్చి, 17 వ తేదీరాత్రి వెళ్లిపోయారు.

"ఆయన ఇక్కడ ఉన్న సమయంలో రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతిని కలిసికొన్నారు. అర్థిక, ఆహార, ప్రణాళిక శాఖలమంత్రులతో అర్థిక సమస్యలను గురించి, అంతర్జాతీయ వ్యవహారాలపై విదేశాంగమంత్రితోను, మన పరిహద్దులలోని పరిస్థితిని గురించి రక్షణమంత్రితోను ఆయన సంప్రతింపులు జరిపారు. ఆహరున నాతో సంప్రదింపులు జరిపారు. నా సహచరులతో సంప్రదించి వివిధ విషయాలను గురించి నాతో మాట్లాడారు.

"ఆహారం విషయంలో అమెరికా నుంచి మనకు కావలసిన అదనపు సహాయాన్నిగురించి ఇతర దేశాలనుంచి పొందే వివిధ రకాల సహాయాలను గురించి ఆయన అడిగి తెలిసికొన్నారు. ఈ విషయాలను అధ్యక్షుడు జాన్సన్‌కు ఆయన వివరిస్తారు. మన దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడానికి చేస్తున్న కృషిని గురించి కూడా ఆయన అడిగి తెలిసికొన్నారు. ఆయనవాతో జరిపిన చర్చలోను, తర్వాత పత్రికాప్రతినిధుల సమావేశంలోను కూడా మన కృషిపట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. వ్యవసాయానికి ప్రణాళికలలో అధికంగా కేటాయింపులు చేస్తున్నామని ఆయనకు చెప్పాం. మన ప్రణాళికలు అమలు జరుగుతున్న తీరును ఆయన పంజాబ్ పర్యటనలో స్వయంగా చూశారు.

పారిశ్రామికాభివృద్ధికి 10 కోట్ల డాలర్లు ఋణం

"మన పరిశ్రమలు తమ శక్తి మేరకు పూర్తిగా పని చేయడానికి లోటుగా ఉన్న వస్తువులను దిగుమతి చేసికొనేందుకు అమెరికా ప్రభుత్వం పదికోట్ల డాలర్ల ఋణాన్ని యిస్తుందని శ్రీ హంఫ్రీ, నాకు తెలియజేశారు.

మనకు కావలసిన అదనపు అర్థిక సహాయాన్ని గురించి, నాల్గవ ప్రణాళికకు తమ మద్దతును గురించి నేను వాషింగ్టన్ వెళ్లినప్పుడు నాతో అధ్యక్షుడు జాన్సన్ చర్చించగలరని శ్రీ హంఫ్రీ సూచించారు. విదేశాల నుంచి సహాయం పొందుతున్న దేశం తన అభివృద్ధి రేటును పెంపొందించుకునేందుకు దేశంలోని వనరులను సేకరించడానికి పిలుపు నంతవరకు కృషి చేయాలని ఈ సందర్భంలో ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో నేను ఆయన అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించాను.

వియత్నాంపై కూలంకషమైన చర్చ

"వియత్నాం పరిస్థితిపై పరస్పర అభిప్రాయాలను నిర్మొగమాటంగా వ్యక్తం చేసుకున్నాం. దీనిపై కూలంకషంగా చర్చించాం. వియత్నాం పట్ల అమెరికా వైఖరిని

(మిగతా 6 వ పేజీలో)

వియత్నాంపై హంఫ్రీతో చర్చలు

రాజ్యసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా అడిగిన ప్రశ్నకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ, వియత్నాంపై భారత్ వైఖరి సుస్పష్టమేనని, ఏ అంశం విషయంలోను అమెరికాకు మనం వివరించ వలసరంలేదని అన్నారు.

అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హ్యూబర్ట్ హంఫ్రీతో తాను జరిపిన చర్చలు గురించి శ్రీమతి ఇందిరాగాంధి ఒక ప్రకటన చేసిన తర్వాత శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ ఈ చర్చలపై అమెరికా సమాచార కేంద్రం వారు విడుదల చేసిన పత్రికా ప్రకటనలను బట్టి, వియత్నాంపై తమ వైఖరికి భారత్ మద్దతును పొందడానికి శ్రీ హంఫ్రీ ప్రయత్నించినట్లు స్పష్టమవుతున్నదని చెప్పారు. అంతే కాకుండా ఈ విషయంలో తమకు భారత్‌వైఖరి సంతృప్తికరంగా లేకపోవటంతో భారత్‌కు తమ సహాయం అందదన్న అర్థం కూడా ధ్వనిస్తున్నదని ఆయన అన్నారు.

వియత్నాంపై ఇందిరతో ఎన్‌క్రూమా చర్చలు

నిరిష్ట ప్రతిపాదనలతో తాను హనోయ్ వెళ్ళలేదని ఘనా అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:

ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామే ఎన్‌క్రూమా పెకింగ్, హనోయ్‌లకు వెడుతూ నేటిరాత్రి ఇక్కడకు వచ్చారు. ఆయన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో వియత్నాం సమస్యపై చర్చలు జరిపారు.

శ్రీ ఎన్‌క్రూమా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ చర్చలు చాలా ప్రయోజనదాయకంగాను, లాభదాయకంగాను వున్నాయన్నారు.

తాను ఎటువంటి దవుత్య యాత్రకు గాని, ఎలాంటి ప్రత్యేక ప్రతిపాదనలోగాని హనోయ్ వెళ్ళడంలేదని ఆయన చెప్పారు.

హనోయ్ రావలసిందిగా డాక్టర్ హొచిమిన్ నన్నాహ్వానించారు. ఆయనను చూడడానికి నేను వెడుతున్నాను' అని ఆయన తెలిపారు.

వియత్నాం సమస్యకు, శాంతిచర్చల పరిష్కారానికి శాంతి చర్చల పరిష్కారానికి తాను అన్వేషించగలనని ఆయన అన్నారు.

మీ యాత్ర విజయం అవుతుందని భావిస్తున్నారా అన్న ప్రశ్నకు శ్రీ ఎన్‌క్రూమా సమాధానమిస్తూ ఇది 'యాత్ర'కాదని, నట్టి ప్రయత్నం మాత్రమేనని అన్నారు.

తాను రంగూన్, పెకింగ్ హనోయ్‌లకు వెడుతున్నానని, మరల పెకింగ్, అక్కడనుంచి మాస్కోలకు వెళ్లగలనని ఆయన తెలిపారు.

కడపటి సమాచారం నాటికి ఈ డిక్కడకు వచ్చిన డాక్టర్ ఎన్‌క్రూమా, ఇక్కడ తమ చర్చలు లాభదాయకమన్నారు. తన ప్రమత్త పర్యటనలో ఆఫ్రికాకు ప్రత్యక్షంగా సంబంధించిన సమస్యలను గురించి చర్చించినట్లు ఆయన చెప్పారు. నేటి రాత్రి శ్రీమతి ఇందిరా గాంధికి, ఘనా అధ్యక్షునికి మధ్య జరిగిన చర్చలలో ఇతరు లెవ్వరూ పాల్గొనలేదు.

టి. టి. కె. రాజీనామా ఉదంతంపై దర్యాప్తు అనవసరం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన: రాజ్యసభలో గుప్తా ప్రశ్నకు జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మంత్రివర్గం నుంచి రాజీనామా చేయవలసి వచ్చిన పరిస్థితులను గురించి ఇంకా దర్యాప్తు చేయవలసిన అవసరం తీసుకు రావడంలేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇవాళ రాజ్యసభలో చెప్పారు

అంతేగాక, శ్రీ కృష్ణమాచారిమీద చేసిన ఆరోపణల విషయంలో న్యాయ విచారణ జరిపించాల్సిన అవసరం ఏమీ లేదని ప్రభుత్వం భావిస్తున్నట్లుకూడా ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

కృష్ణమాచారి రాజీనామా చాలా అసాధారణమైన విషయం అని చెబుతూ రాజీనామా సంగతి శ్రీ భూపేష్‌గుప్తా ప్రస్తావించారు.

మంత్రివర్గంలో కొందరు, కృష్ణమాచారిని వదలించుకోవాలని ప్రయత్నించారా? కృష్ణమాచారి రాజీనామా చేయక ముందే శరీన్ చౌధురిని ఆర్థికమంత్రిగా నియమించాలనే నిర్ణయం జరిగిందా? కనుకనే కృష్ణమాచారి రాజీనామా ఇచ్చిన కొలది గంటల లోనే శరీన్ చౌధురి నియామకం గురించి అధికార ప్రకటన జరిగిందా? అని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించారు.

ఇవన్నీ కట్టుకథలని శ్రీమతి గాంధి సమాధానమిచ్చారు.

మొత్తం మంత్రి వర్గాన్ని అప్రతిష్ఠపాలుచేయ చూస్తున్నారంటూ భూపేష్ గుప్తా ప్రశ్నలకు శ్రీ చంద్రశేఖర్ అభ్యంతరం తెలుపుగా, సభాధ్యక్షులు శ్రీ జాకిర్ హుస్సేన్ ఆ అభ్యంతరాన్ని తోసిపుచ్చారు.

శ్రీ భూపేష్‌గుప్తా : ఇది బహిరంగంగా ప్రచారంలోకి వచ్చిన సంగతే. ఇందుకు సంబంధించిన పరిస్థితులను నూతన ప్రధాన మంత్రి సాకల్యంగా విచారించారా? ఈ ఇతిహాసం వెనుక ఏమి ఉన్నదీ తెలుసుకోవాలని ప్రయత్నించారా? కృష్ణమాచారి రాజీనామా అనంతరం బయటికి పొక్కిన విషయాలను గురించి స్పృహపూర్వకంగానైనా దర్యాప్తు చేశారా? అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

శ్రీమతి గాంధి : ఈ విషయంలో నేను ఎటువంటి దర్యాప్తు చేయలేదు. అది అవసరమని కూడా నేను భావించడం లేదు.

మాజీ ఆర్థిక మంత్రిపై ఆరోపణలు చేస్తూ, నిరుడు కొందరు ఎం. పీ. లకు, మంత్రులకు ఇతర ప్రముఖులకు ఆకాశరామన్న ఉత్తరాలు అందిన సంగతి ప్రభుత్వానికి తెలుసా? అప్పుడు కృష్ణమాచారి ఈ ఆకాశరామన్న ఉత్తరాలు ఎక్కడి నుండి వస్తున్నదీ కూపీ తీయించవలసిందిగా అప్పటి ప్రధాన మంత్రిని అడుగలేదా? అని అర్జున్ ఆరోరా ప్రశ్నించారు. అటువంటి విచారణ జరిపించడం పలితంగా అనేక కేసులలో ఇరుక్కుని ఉన్న ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త వీటంతటికీ కారణమని బుజువు తేలలేదా? అని కూడా ఆయన అడిగారు.

శ్రీ భూపేష్‌గుప్తా : శ్రీ శాంతిప్రసాద్ జైన్.

శ్రీమతి గాంధి : ఈ విషయాలు నాకేమీ తెలియవు.

టి. పి. కె. సిన్హా : విజ్ఞాపికలో ఉండి కృష్ణమాచారిపై చేసిన ఆరోపణ విషయంలో న్యాయ స్థానాలలో సరిగా అటువంటి ఆరోపణలకు సంబంధించి తీర్పు ఇచ్చిన సంగతి, అనేక ఆరోపణలు. కోర్టులలో బుజువు కాని సంగతి ప్రభుత్వానికి తెలియదా?

శ్రీమతి ఇందిరాగాంధి : నిజమే, తెలుసు.

చంద్రశేఖర్ : కట్టు కథలను ప్రచారంలోకి తెచ్చి తమ లక్ష్యాన్ని సాధించడానికి కొందరు బాధ్యతా రహితులు మంత్రివర్గంలో చేరిక తేవాలని ప్రయత్నిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? తెలిస్తే ఇటువంటి ప్రచారాన్ని నిరోధించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

శ్రీమతి ఇందిరాగాంధి : అధికార పూర్వకంగా వాకు తెలియదు.

కృష్ణమాచారికి నాకు ప్రత్యేకమైన అనుబంధం ఏమీ లేదు. కాని ప్రజా రాజకీయ జీవితంలో కొన్ని సంప్రదాయాలను ముఖ్యంగా పరిగణించేనేను ఈ పంగతిమాట్లాడాను అని శ్రీ భూపేష్‌గుప్తా అనగా, గౌరవ సభ్యుడు న్యాయ విచారణను కోరాలి అని శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ కోరారు.

శ్రీ గుప్తా : ఒక్క కృష్ణమాచారిపైనున్న ఆరోపణల విషయంలోనే న్యాయ విచారణ జరిపించటం అవసరమని నేనుకోను.

హనేరిరాం (జ్యోతిష్కుడు) మరుగించిన, నందా ప్రవర్తన గురించి కూడా న్యాయ విచారణ జరిపించాలి. [illegible] శ్రీ గుప్తా ప్రతిపాదనలు పడిన శోష్ట వాటిపై ప్రస్తా

(మిగతా 6 వ పేజీలో)

'కృష్ణాడెల్టాకు నీటిసరఫరాపై మైసూరుతో ఒప్పందం లేదు'

సుబ్బారెడ్డి వెల్లడి: ఈ ఏడు రెండో పంటకు నాగార్జునసాగర్ నుంచి నీరు సప్లయి

(ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 22:

కృష్ణా డెల్టాలో రెండవపంటకు తుంగభద్రనుంచి నీటిసరఫరా విషయంలో ఆంధ్రప్రదేశ్, మైసూర్ ప్రభుత్వాల మధ్య ఒప్పందం ఏమీ లేదని నేడు శాసన మండలిలో ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడించారు.

శ్రీ ఎమ్. శివరామకృష్ణయ్య ప్రశ్నకు మంత్రి సమాధానం యిస్తూ, కృష్ణా డెల్టాలో రెండవ పంటకు నీటిని యిచ్చేవిషయంలో ఏయేదాదికాయేడాది తాత్కాలిక ప్రాతిపదికపై సరఫరా చేశారనీ, ఈ ఏడు ఒప్పందం ఏదీ కుదుర్చుకోలేదని చెప్పారు.

అనుబంధ ప్రశ్నకు సమాధానం యిస్తూ, శ్రీ మల్లారెడ్డి యిలా చెప్పారు: తుంగభద్రలో మిగులు నీటిని ఆంధ్రప్రదేశ్‌కు సరఫరా చేయవలసిందని మైసూరును 1953 లో కేంద్రం కోరింది. దీని ఫలితంగా మనకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ ఏడు తుంగభద్రలో మిగులు నీరు లేదని అందువల్ల మనకు నీటిని సరఫరా చేయలేమనీ మైసూరు తెలిపింది. ఇప్పుడు కృష్ణా డెల్టాలో 150 వేల ఎకరాలలో రెండవ పంట పండిస్తున్నారు. ఇప్పుడు యీ భూమికి నాగార్జునసాగర్‌నుంచి నీటిని సరఫరా చేయడం జరుగుతుంది.

[illegible] ఆయకట్టు [illegible] ఆయకట్టు [illegible] ఏడీ ప్రభుత్వానికి లేదని శ్రీ ఎమ్. శివరామకృష్ణయ్య ప్రశ్నకు కార్మికశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సమాధానం యిస్తూ చెప్పారు. ఈ విషయాలు కార్మిక మహాసభ పరిశీలిస్తోందనీ వారు తీసికొనే నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తుందనీ చెప్పారు.

ఏప్రిల్ 1 నుంచి 53 కొత్త రైళ్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 ఈ ఏడాది ఏప్రిల్ 1 వ తేదీ నుంచి బ్రాడ్‌గేజిలో 31, మీటర్‌గేజిలో 22 కొత్త రైళ్లను ప్రవేశపెట్టడంకాని, విస్తరించడంకాని జరుగుతుందని పీటిలో ఎనిమిది కొత్త ఎక్స్‌ప్రెస్ రైళ్లు వుంటాయనీ, రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ కృపాల్‌సింగ్ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఏప్రిల్ 1 నుంచి న్యూఢిల్లీ—[illegible] మధ్య నడుస్తున్న [illegible] కాలంలో 4 గంటలు తగ్గుతుందని [illegible] చెప్పారు.

వియత్నాం సమస్యపై జెనీవా ఒప్పందమే ఉత్తమ ప్రాతిపదిక

గౌహతి వద్ద విమాన ప్రమాదం: 6 గురి మృతి

గౌహతి, ఫిబ్రవరి 22:

భారత్ విమానాలకు చెందిన విమానం ఒకటి నేటిమధ్యాహ్నం ఇక్కడి బోర్జార్ విమానాశ్రయం సమీపంలో కూలిపోయి కనీసం ఆరుగురు మరణించారు. 12 మంది గాయపడ్డారు.

ఈ విమానం మొదట విమానాశ్రయం ట్రాల్‌టవర్‌ను ఢీకొని అగ్నిజ్వాలలు చెలరేగిన తర్వాత విమానాశ్రయానికి తూర్పున 200 అడుగుల దూరంలోవున్న దుకాణాలపై కూలిపోయింది.

ప్రమాదం జరిగిన వెంటనే విమానాశ్రయానికి వెళ్లిన పి. టి. ఐ. విలేకరి శిథిలమైన విమానానికిచెందిన భాగాలముక్కలు చిందరవందరగా పడివుండడం, దుకాణాలు మండుతుండడం చూశాడు.

కంట్రోల్ టవర్‌ను ఢీకొన్న ఈ విమానం విమానాశ్రయం భవనంపై భాగానికల రాడార్ యంత్రాన్ని దూసుకుపోయి శిథిలమయిపోయింది. విమానం ప్రధానభాగం అక్కడకు సమీపానగల చిన్న చిన్న దుకాణాలపైనా, రజకుల గుడిసెలపైనా కూలిపోయింది.

శేబాష్, వర్తకులారా!

మీరు మా సిగరెట్లను నిల్వ చేసి అమ్ముతారు. వాటి ప్రచారానికి దోహదం చేస్తారు. కొనుగోలుదారు, ఉత్పత్తిదారునికి మధ్య మీరు వారధి వంటివారు.

మనదేశంలో సిగరెట్ మార్కెట్టులో విదేశ గుత్తవ్యాపారులు కోట కట్టుకొని కూచొనడం మూలంగా, స్వదేశీ సిగరెట్ పరిశ్రమతో సహకరించడంలో మీరు కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే యీ కష్టాలు మిమ్ము నిరుత్సాహపరచకపోగా మిమ్ము మరింత ఉత్సాహవంతులను చేస్తాయి. స్వదేశీ మనస్తత్వముగల వ్యాపారులుగా ఎన్ని ఆటంకాలూ, ఆకర్షణలూ వున్నా, స్వదేశీ పరిశ్రమకు అండగా నిలుస్తారు. మీ చిత్త స్థైర్యము, అభిమానము, మీ కృషి, మీ విజయాలు—యివన్నీ ఈ స్వదేశీ పరిశ్రమకు వూనాడులవంటివి.

ఈ పరిశ్రమ ఫలించి, ఉజ్వల భావి నిశ్చయంగా పురోగమించడానికి మీ సహకారమే బాటవేస్తుంది.

స్వదేశీ సిగరెట్లనే అమ్మండి!
విదేశ మారకం పొదుపు చేయండి!

గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి., బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-42 TEL Greens' Advtg.

ఆంధ్రప్రదేశ్ నాల్గవ రైతు మహాసభ

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో
రైతు గర్జన ఫిబ్రవరి 23, 24, 25 తేదీలు

స్వాగత సంఘం అధ్యక్షులు:
శ్రీ మండలి కందస్వామి
అఖిల భారత రైతు సంఘ ఉపాధ్యక్షులు, తమిళనాడు రైతు ఉద్యమ నాయకులు

సభాధ్యక్షులు:
శ్రీ రావి నారాయణరెడ్డి ఎం పి
(తెలంగాణా రైతు నాయకులు)

సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, సంయుక్త సోషలిస్టుపార్టీ, రిపబ్లికన్‌పార్టీ తదుపరి పార్టీల ప్రతినిధులు, శ్రీ వాసిలా గోపాలకృష్ణయ్య, శ్రీ వై. వి. కృష్ణారావు తదితర నాయకులు పాల్గొంటారు.

సభా సంధర్భంలో 24 వ తేదీ సాయంత్రం పోటీ, పాడి పశువుల పోటీలు జరుగును. అధిక సంఖ్యలో పోటీలూ జరుగుతాయి. ప్రభుత్వ వ్యవసాయ శాఖ ప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతున్నాయి. 23, 24, 25 తేదీలలో ప్రతిరోజూ రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు గలవు.

తాడేపల్లిగూడెం 20-2-66

ఇట్లు
ఆహ్వాన సంఘం

హోమియోపతి పిస్టర్ద్వార [illegible] గవర్నమెంటువారిచే రజతపతకంతో MDH M&c (Homeo) Gold Medalists దీసారు ఇవ్వబడును. ప్రస్తుతం [illegible] Imperial Homeopathic College (P.M.) Jammn

ఔషధములు

నారసింహ లేహ్యము
మేహము, నిక్కాక, నిస్సత్తువలను పారించి శుక్రవృద్ధిని, బలమును కలిగించును. 20 తు. డబ్బి రు. 4—00, లోటాపుష్ప లేహ్యం— జీర్ణమును, మలబద్ధమును పారించి చక్కగా ఆకలి విరోచనమగును. 15 తు. రు.1—50 ఎస్.ఎ. అండ్ కో, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

NOTCE

The Lease of the right to collect fees on the open stalls, booths and all articles brought for sale on all days in the vacant spaces of the Prince of Wales Market, Vizianagaram will be put to public auction for one year from 1-4-1966to31-3-1967 by the Dewanji Saheb on 1-3-1966 at 3 P.M. in the office of the Dewan, Fort, Vizianagaram. The intending bidders may look in to the conditions of sale plan, schedule of rates and other records in the Prince of Wales Market office in the Fort on any working day.

Sd/ B. CHIRANJEEVI RAO,
Market Superintendent,
VIZIANAGARAM.

వేలం నోటీసు

శ్రీశ్రీశ్రీ విజయనగరం మహారాజా పూసపాటి విజయరామగజపతి మహారాజా మన్సు మల్టీస్టేట్ హోల్డర్లువారి తాలూకా విజయనగరంలో ఉండుకున్న ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మార్కెట్‌లోనున్నూ ఇందులో జతపరచిన షెడ్యూలులో వివరించిన శ్రీ మహారాజావారి భాగీదారులయిందున్న ప్రవేశించే బండ్లకున్నూ, అమ్మకం నిమిత్తము వచ్చే యావత్తు సామానులు, పశువులు, దినుసులు, కూరలు, పళ్లు వగైరాల షెడ్యూల దాఖలా రేట్ల ప్రకారం తే. 1—4—1966వ లగాయితు తే. 31—3—1967వ వరకూ బాతండావసూలు చేసుకునే హక్కు తాలూకా లీజును కోటలో శ్రీ దివాణగారి ఆఫీసులో తే2—3—1966వ మధ్యాహ్నం 3 గంటలనుండి శ్రీ దివాణగారు వేలం చేయుదురు. గనుక లీజు పొందదలచిన వారు వేలం పాడుకొనుటకు హాజరు కావలెను. పాట పాడదలచినవారు, పాటషరతులు,ప్లానులు, రేట్లు వగైరాలు మార్కెట్టుఆఫీసులో చూడవచ్చును.

(సం బి చిరంజీవిరావు,
[illegible] మేనేజరు, కోటలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు

1966—67సంవత్సరమునకు సుమారు 1,00000 రూపాయలు విలువగల పశుగ్రాసము (దాన) పప్పులు చేయుటకు. 15—3—66 సాయంత్రము, 3 గంటల వరకు, గవర్నమెంటు బ్యాంకను ఫ్యాక్టరీ, సూపరింటెండెంటు గారిచే, సీల్డు టెండర్లు తీసికొనబడును. అదే రోజున హాజరైన టెండర్ల సమక్షములో, టెండర్లు 3—30గంటలకు తెరవబడును. జత టెండరు ఫారములు మరియు షరతులు వగైరా 1 కి 5—10వంతున 15—3—66నుండి అమ్మబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. టెండరు ఫారములు స్వయముగా కాని మనియార్డరుద్వారాగాని, డబ్బు చెల్లించి, పొందవచ్చును.

సూపరింటెండెంటు,
గవర్నమెంటు బ్యాంకను ఫ్యాక్టరీ,గన్నవరం.
కృష్ణాజిల్లా (ఆంధ్రప్రదేశ్)

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
చీఫ్ టెండర్ నోటీసు

రోడ్లు మరియు బిల్డింగుల డిపార్టుమెంటు వంద్యాల రోడ్లు మరియు బిల్డింగు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరుగారిచే,66—67సంవత్సరములో గవర్నమెంటురోడ్లను మెయింటెనెన్స్ చేయుపనులకుగాను సీలువేసిన టెండర్లు వంద్యాలలో వున్నవారిఆఫీసులో10—3—66 తేదిన 3—00గంటలవరకు తీసుకొనబడును. పదరు టెండర్లు ఆ రోజునే అనగా 10—3—66వ గం. 3—15ని.లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరువారిచే తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లు, వంద్యాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు రోడ్లు మరియుబిల్డింగువారి పేర పనుల వివరములు తెలిపే చిట్ టెండరు నోటీసుమీద తెలుపబడిన పైకము "రోడ్లు మరియు బిల్డింగు" "స్పెన్సెస్" "అదర్ రెమిటెన్స్"ల పద్దుకు ఏ ట్రెజరీ ఆఫీసులోనైనా చెల్లించగా పొందిన చలాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరువారి ఆఫీసు పని చేయుకాలములో దాఖలుచేసి,మేనేజరువారివద్ద నుండి 7—3—66నుండి9—3—66వరకు పొందవచ్చును. టెండర్ డాక్యుమెంట్ల నిమిత్తము చెల్లించిన పైకము ఏ పరిస్థితిలోను వాపసు చేయబడదు. ఆయా పనుల యొక్క జాబితాను చెల్లింపవలసిన ధరావత్తు మొత్తము, పని పూర్తిచేయుకాలము మొదలైన వివరములను ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరువారి ఆఫీసునుండిగాని లేక అసిస్టెంటుఇంజనీయర్లు సెక్షన్ ఆఫీసులనుండిగాని తెలుసుకొనవచ్చును. ఉదహరింపబడిన పొమ్ములు రెవిన్యూ శాఖకు చెల్లించి చలానను జతపరచబడిన టెండర్లు అంగీకరింపబడవు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు,
రోడ్లు & బిల్డింగులు, వంద్యాల.

పుస్తకములు

రైతుల భూములు— సర్వేయు పద్ధతులు, సర్వే నేర్చుటకై కర్రం, సర్వేయర్ సర్వంట్, రైతు కవచం. పోస్టేజీతో రు.1/— శ్రీదుర్గా విద్యా మందిరి — విజయవాడ—2.

శావలెను

15, 20 సం. ఇంజనీరింగ్ వర్కుషాపులలోఅనుభవముగల వారుగాని, రిటైరయిన వారుగాని, 50మంది వర్కర్లుచేత వర్కు చేయించుకునే శక్తి సామర్థ్యములు గల సూపరువైజరు కావలెను. అనుభవమును బట్టి జీతములు నిర్ణయింపబడును. అప్లికేషన్లు చేరవలసినవలయు తేదీ5—3—66. శ్రీ రామకృష్ణా ఇంజనీరింగ్ కంపెనీ, మాన్యుఫాక్చరర్స్ అండ్ జనరల్ ఇంజనీరింగ్ పార్టు,ఆకివీడు, ప. గో. జిల్లా.

పాతి మోటారుకార్లు కావలెను

పాతకార్లు — రోల్స్ రాయిస్, మెర్సిడస్, హిస్పానోసూజా, డ్యూపెన్‌బర్గ్, ఇసోటా ఫ్రాస్చిని లేక అట్టి రకములవాని సప్లయు చేయువలసినవారు జాబ్రునెం: 4838, C/o ఆంధ్రపత్రిక, నెం : 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1కి వ్రాయగోరదమైనది.

ఏజెంట్లు కావలెను

శాలువలు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. పెట్టుబడి అవసరములేదు. కాంపిల్స్ ఉచితంగా పంపబడును. Marina Textile Mills, Saban Bazaar, Ludhiana.

ఏజెంట్లు కావలెను

వాచీలకు, గుండీలకు, స్టేషనరీ సామానులకు ఏజెంట్లు కావలెను. కాంపిల్సుకు వ్రాయండి. INDIA BUTTON COMPANY Bara Bazar. Calcutta—7.

అమ్మకము

మితముగా వాడబడిన రేడియో, కెమెరా రేడియో టెస్టింగ్ మీటరు అమ్మబడును. ఇతర వివరములకు : యూనియన్ ఏజన్సీ, 83A. మెయిన్‌రోడ్, కొత్తపేట,గుంటూరు.

కావలయును

ఆంధ్రప్రదేశ్‌లో సేల్సు రెప్రజెంటేటివ్‌లుగ పనిచేయుటకు సైప్సు గ్రాడ్యుయేట్లు కావలెను. పైంటు ఫీకు ఇన్‌స్ట్రుమెంట్స్ వ్యాపారములో మంచి అనుభవము గల అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును. దరఖాస్తులను మెస్సర్ విజయా పైంటుఫీకు ఎక్విప్‌మెంట్స్, కాంగ్రెస్ ఆఫీస్‌రోడ్, పి.బి,నెం.333, విజయవాడ—2వారికి 28+2—1966 లోగా పంపవలెను.

19 నెలలు భారత ప్రధానిగా దేశపురోభివృద్ధికీ, ప్రపంచ శాంతికీ కృషిచేసిన మహనీయుని జీవితగాథ

భారత రత్న
బొమ్మలలాల్ బహదూర్ శాస్త్రి

బాలురకు సులభముగా అర్థమగు భాషశైలిలో శ్రీ బూరెల సత్యనారాయణ మూర్తి గారిచే రచింప బడినది.

వలయువారు:—
ఉదయశ్రీ పబ్లికేషన్స్,
రవీంద్రనాథ్ టాగూర్‌రోడ్, వరంగల్.

వెలకు 350/— సంపాదించండి రేడియోలురుట్టు యంత్రములు, తాళములు, ఎలెక్ట్రికుసామగ్రి, ఎంబోస్‌డ్‌వగైరాలకు ఆర్డర్లుపొందుటకై వెలకు రు. 350 జీ.& ఏ. లేక కమీషన్‌మీద ఏజెంట్లు పూర్తికాలంలేక విరామకాలంలో పనిచేయవలెను. స్టైలిషుచితరు. 10—85కు స్పెషిమన్‌లు పంపిస్తాము.
JAPAN AGENCIES
(APT—10) Phapala, Aligarh

పేరు మార్పు

పెద్దకూరపాడు N S C. సబ్‌డివిజన్‌లో మేస్త్రీగానిచేయుచు,గుంటూరుజిల్లా,నత్తనపల్లి తాలూకా పెద్ద కూరపాడు, పోలీసుస్టేషన్ సమీపమున నివసించుతూ శ్రీ దారి కోటయ్య కుమారుడనైన చంద్రయ్య అను 27 వత్సరములు వయస్సు గల నేను నా పేరును "దాసరిచంద్రం"అని మార్చుకొన్నానని ప్రకటించడమైనది.

అనకాపల్లి మునిసిపాలిటీ
నోటీసు

1966—67 సంవత్సరమునకు హోల్‌సేల్ మరియు జనరల్ మార్కెట్లలోనూ, చేపలు, మాంసము మార్కెట్లలోనూ, జంతువధశాలలో రుసుములు వసూలు చేసుకొనుటకు హక్కునకును, ట్రంకురోడ్డుమీద గల గోడౌనులు మూడు సంవత్సరములపాటు వాడుకొనుటకు కొబ్బరిచెట్ల ఫలసాయము రెండు ఏండ్లు లీసుకొనుటకును, బస్‌స్టాండులో గల భవనమలో ఒక భాగమున కాఫీ హోటలు నడుపుటకు, బాక్సుస్టాలు, కిళ్లీకొట్టు ఒక సంవత్సరముపాటు పెట్టుకొనుటకు హక్కులను అనకాపల్లి మునిసిపల్ ఆఫీసులో 5—3—1966 తేది (శనివారం) మధ్యాహ్నం3—00 గంటలకు అవసరమైనచో తరువాతి రోజులలో బహిరంగ వేలములో విక్రయించబడును. పాటలో పాల్గొన దలచినవారు ఇతర వివరములను మునిసిపల్ ఆఫీసు నుండి అన్ని పనిరోజులలోనూ పొందవచ్చును.

మునిసిపల్ ఆఫీసు
అనకాపల్లి,16—2—66. | శంకరరావుదేశాయి, సెక్రటరి.

రాష్ట్రంలో పరిశ్రమల ఏకీర్ణీకరణకు కృషి

ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం వివరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమలను సాధ్యమైనంత వికీర్ణంగా ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావిస్తోందని ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు శాసనసభకు సమర్పించిన బడ్జెట్‌లో పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఈ క్రింది విషయాలను తెలియజేశారు.

భారత్ భారీ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, సింధెటికు డ్రగ్స్, హిందుస్తాన్ మెషీన్‌టూల్స్ లాంటి కేంద్రప్రభుత్వ రంగానికి చెందిన ప్రాజెక్టుల విషయంలో గత పంచవర్షం ఉత్పత్తి ప్రారంభమైంది. ఇంకా ఎన్నో ప్రాజెక్టులు ఆలోచనలో ఉన్నయ్. వాటిలో అత్యంత ముఖ్యమైనది అణుశక్తి ప్లాంటు కోసం ఎలక్ట్రానికు పరికరాలను, తదితర సాధనాలను తయారు చేసేందుకై అణుశక్తి సంఘంవారు ఏర్పాటు చేయబోయే భారీ ప్లాంటు. ఈ సందర్భంలోనే కీర్తిశేషులు అణుశక్తి సంఘపు అప్పటి అధ్యక్షులు డా. హోమి. జె. భాభా మన రాష్ట్రం చూడవచ్చారు. అక్కడ వున్న వసతులను చూసి బాగా తృప్తి చెందారు. ఈ సందర్భంలో ఈ మహా శాస్త్రజ్ఞునికేత్త స్మృతికి మనం జోహార్లు అర్పిద్దాం. మన దేశంలో అణుశక్తి కార్యక్రమానికి వారు అధినేతలుగా ఉండటమే కాక, మన తరంవారికో ఒక మహా శాస్త్రజ్ఞునికి దృక్పథాన్ని పెంపొందించటానికి సహాయ పడ్డారు.

పబ్లికు రంగపు అయిదవ ఉక్కు ప్లాంటును విశాఖపట్నంలో ఏర్పాటు చేయించటానికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల గురించి గౌరవసభ్యులకు తెలుసు. విశాఖపట్నం ఇందుకు అనువైన ప్రదేశం. కాగా ఎ. ఎ. పి. బృందపు ఉన్నతస్థాయి నివుణులు కూడా ఇందుకనుగుణంగా సిఫారుసులు చేశారు. కేంద్రప్రభుత్వం త్వరలోనే ఇదే నిర్ణయానికి రాగలదని ఆశిద్దాం. మరి స్వర్గీయ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగారు ఈ విషయంలో మనకు మాట యిచ్చారు. అందుమూలంగా కూడా మన నమ్మకం, విశాఖపట్నంలో ఉక్కుప్లాంటు ఏర్పడటం త్వరలో తథ్యం అనే నమ్మకం మరింత బలపడుతుంది.

రాష్ట్రపు పారిశ్రామికాభివృద్ధి కొంత సంతృప్తికరంగా వున్నప్పటికీ, రాష్ట్రప్రభుత్వానికి ఈ అభివృద్ధి వేగంగాని, విధానంగాని, పూర్తిగా సంతృప్తికరంగాలేవు. హైదరాబాదు విశాఖపట్నం, విజయవాడ, కొత్తగూడెం లాంటి (కొండి బస్తీలు... ఇలాంటి నగర ప్రాంతాలకు మాత్రమే పారిశ్రామికాభివృద్ధి చాలావరకు పరిమితమైవుంది. ఇలాంటి పరిమితవిధానం ఫలితంగా పారిశ్రామికాభివృద్ధియొక్క ప్రభావం ఆర్థికవ్యవస్థపై రాష్ట్రమంతటా ప్రసరించలేదు. ప్రభుత్వం పరిశ్రమలను వివిధప్రాంతాల్లో సాధ్యమైనంత వికీర్ణంగా ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందునిమిత్తమై పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధిపరచేందుకై రాష్ట్రములోని ముఖ్యనగరాల్లో విస్తార ప్రాంతాలను సేకరించాలని ఉద్దేశిస్తోంది. ఇలాంటి విధానం ద్వారా కొత్త "అభివృద్ధి కేంద్రాలను" నెలకొల్పటానికి వీలవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ విధంగా పరిశ్రమలు రాష్ట్రములో మరింత సమానరీతిలో వ్యాప్తి చెందుతై.

అలాగే పెట్టుబడి (ఇంటెన్సివ్) భారీ పరిశ్రమ విడిగా, దానిదే పని చేయకూడదని కూడా ప్రభుత్వం భావిస్తోంది. అలాకాకుండా అనుబంధ పారిశ్రామికాభివృద్ధికి అది దోహదపడాలి. అందుకని సింథెటికుడ్రగ్స్, వౌకా—నిర్మాణ కేంద్రం, హెవీ ఎలెక్ట్రికల్స్, హెచ్. యస్. టి. లాంటి పరిశ్రమలు తమకు స్థానిక పారిశ్రామికులు తయారుచేసేందుకు వీలుగా పారిశ్రామిక ఎస్టేట్లను ఏర్పాటు చేసుకోవలసిందిగా ప్రభుత్వం సలహాయిచ్చింది. ఈ అనుబంధ పారిశ్రామిక అభివృద్ధి విధానం గుత్త వ్యవస్థ విస్తృతిని అరికట్టడానికి అవసరంకూడా.

విదేశీద్రవ్యమారకం తరుగుదల మూలంగా ప్రధానమైన ముడిపదార్థాలు దొరక్కపోవటం వలన రాష్ట్రంలోని చిన్నతరహా పరిశ్రమల విషయంలో ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ తరుగుదల మన పారిశ్రామిక అభివృద్ధికి తప్పనిసరి ఫలితం అనిపిస్తుంది. కాగా మన పరిమిత విదేశీమారకద్రవ్యాన్ని పొదుపుచేసుకొని, మనులక పరిశ్రమల అభివృద్ధికై వినియోగించుకోవాలేదే కారణరాని విషయం.

దేశపు పరిశోధనాశక్తికి దీనినొక సవాలుగా పరిగణించాలి. ఉదాహరణకు రాగి బదులు అల్యూమినియమును వాడవచ్చును. అలాగే దిగుమతి చేసుకుంటున్న అనేక ముడిపదార్థాల విషయంలో దేశీయపదార్థాలను కనుగొనటం ఏమంత కష్టం కాకూడదు.

మన పారిశ్రామిక ఇంజనీర్లు, పరిశోధనా శాస్త్రవేత్తలు పరిశ్రమలకు కొత్త పదార్థాలను సమకూర్చటంలో సహకరించి, ఆ విధంగా స్వయంశక్తి భావనను రూపొందించటంలో సహాయపడగలరనటంలో వాకెలాంటి సందేహమూ లేదు.

వచ్చే కొంది సంవత్సరాల్లో పరిశ్రమలు విస్తారంగా అభివృద్ధి చెందక తప్పదు. అభివృద్ధి చెందారి. అలాంటప్పటికి మనరాష్ట్రం ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రంగానే ఉంటుంది. ఇప్పుడు వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థ బాగా స్థిరమయిలోంది. ఆ విధంగా పారిశ్రామిక వ్యవస్థకు అది గట్టిపునాదిగా ఉపయోగపడుతుంది. వ్యవసాయంగాని దృఢమైన పునాదిలేనిచో పరిశ్రమలు అభివృద్ధి చెందజాలవు. అంతేకాదు. పరిశ్రమలు అభివృద్ధి చెందకపోతే వ్యవసాయం కూడా స్తబ్ధించిపోతుంది. ఎక్కడవెల్లేవే గొంగళి అంటే, వేసినచోటే అనే స్తబ్ధస్థితిలోవుండిపోతుంది. రెండూ ఒకదానికొకటి అవసరం. ఆ రెండిటి సమన్వయంలోనేవుంది మన సంపత్తు.

గ్రామీణప్రాంతాల్లోని యువకులు ఎక్కువమంది రాష్ట్ర పారిశ్రామిక కార్యక్రమాల్లో పాల్గొనటానికి ముందుకు రావటం సంతోషించవలసిన విషయం. వ్యావసాయిక పరిశ్రమలను వెంకొల్పే ఇలాంటి కార్యక్రమం మూలంగా వ్యావసాయిక వ్యవస్థను వ్యావసాయిక— పారిశ్రామిక వ్యవస్థగా మార్చటానికి వీలవుతుంది.

ప్రభుత్వం త్వరలోనే వ్యావసాయిక—పారిశ్రామిక కార్పొరేషను స్థాపించాలను కొంటోంది. అవసరమైన పనిముట్లను పరికరాలను సమకూర్చటంవల్ల ఈ పరిణామానికి దోహదం కల్గుతుంది. రాష్ట్రమంతటా ఒక కొత్త వ్యావసాయిక—పారిశ్రామిక అభివృద్ధి వాతావరణాన్ని కల్పించవలసిన ఆవశ్యకతను గురించి ప్రజలకు సవివరించే తద్వారా ఈ పరిణామానికి సహాయపడవలసిందిగా గౌరవ సభ్యులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

పబ్లికు రంగంలో మనులక పరిశ్రమలను అభివృద్ధి పరచాలనే విధానాన్ని ఇప్పుడు అందరూ అంగీకరించారు. దీని పర్యవసానంగా భారీ వినియోగ పరిశ్రమల విషయంలో కూడా పబ్లికు రంగం పాల్గొనక తప్పదు. అలాంటి అభివృద్ధిని ప్రయివేటు రంగపు స్వంత పరిధిన్లో దురాక్రమణగా పరిగణించకూడదు. సామాన్య ప్రజలకు అవసరమయ్యే వస్తువులను సరసధరలకు లభించేట్టుచూడాలనే ప్రభుత్వసంకల్పానికి, అలాగే గుత్తధరల వ్యవస్థకు ఎస్తువులు లోబడి ఉండకుండా చూడాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమేగాని, మరేమీ కాదు.

ఇప్పుడు ప్రైవేటు ఆర్థిక సంస్థల చేతుల్లో వుంటున్న ప్రజల పొదుపు ధనం కూడా క్రమంగా చివరకు ప్రజల ప్రయోజనాలకై వినియోగం కావాలి. సత్వర అభివృద్ధికి, గుత్త వ్యవస్థ విస్తృతిని నివారించటానికి అది అవసరం.

ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిశ్చయించవలసిన విషయాలు. అయినప్పటికీ వచ్చే సంవత్సరాల్లో ఇందుకనుగుణమైన చర్యలను తీసుకొనటం జరుగుతుందని రాష్ట్రప్రభుత్వం ఆశిస్తోంది.

సెంట్రల్ స్టోర్స్ పర్చేస్ శాఖ రద్దు: గుండు సూదులనుంచి ఎంతో భారీ పరికరాల వరకు ఉక్కుతో అనేక వస్తువులను రాష్ట్ర ప్రభుత్వం కొంటూవుంటుంది. వీటి విలువ సుమారు రూ. 40 కోట్లు ఉంటుంది. బాయిలర్లు, ట్రాన్సుఫార్మర్లు, పావర్ మూవింగ్ యంత్రాలు, ట్రాక్టర్లు వగైరాల్లాంటి కొన్ని ప్రత్యేకమైన సరకులను కొనే అధికారం కొన్ని శాఖల అధిపతులకు ఇదివరకే అప్పగించబడింది. మిగతా అన్ని సందర్భాల్లోను స్టోర్సు పర్చేజ్ ప్రత్యేక విభాగం ద్వారానూ, ఇండస్ట్రియల్ మార్కెటింగు ద్వారా (పరిశ్రమల శాఖకు అనుబంధంగ)నూ కొనుగోలు ఏర్పాటు చేయబడింది. ఈ వస్తువుల కొనుగోలు ఏర్పాటు విషయంలో జాప్యాలు జాస్తీగా ఉన్నాయని అనేక ఫిర్యాదులు వచ్చినై. కాగా ప్రస్తుత అభివృద్ధి వేగంలో ఈ వస్తువుల ప్రాముఖ్యం చాలా తక్కువ. ఇలాంటి విషయాల్లో వేగం ఎంతో ముఖ్యం.

ఈ సమస్యలన్నింటిని జాగ్రత్తగా పరిశీలించటం జరిగింది. ఆయా శాఖలకు కావలసిన ప్రత్యేక వస్తువులను కొనుక్కొనే అధికారం ఆయా శాఖాధిపతులకే ఇవ్వాలని నిర్ణయించటం జరిగింది.

స్టేషనరీ, వివరీకుర్చీల , బల్లల , ఆఫీసు పరికరాల్లాంటి అన్ని శాఖలకు కావలసిన వస్తువుల సామాన్య విషయంలోను, భారీకొనుగోలు వలనకొంత ప్రయోజనం ఉండే సందర్భాల్లోను ఇప్పటి పద్ధతినే అనుసరించాలని నిశ్చయించటం జరిగింది. అయితే ప్రింటింగు డైరెక్టర్ అదీనంలోవున్న స్టేషనరీశాఖకు తచనివ్వ అప్పగించబడుతుంది.

ఇక ప్రత్యేకంగా స్టోర్సు పర్చేస్‌శాఖ ఉండవలసిన అవసరం లేదు. కాబట్టి ఈ శాఖను రద్దు చేయాలని ప్రతిపాదించబడింది.

ప్రస్తుత పద్ధతిలో అనివార్యంగా ఉంటున్న ఆలస్యాలను తొలగించటానికి, కొనుగోలుశాఖకు తన ప్రత్యేక అవసరాల విషయములో పూర్తి బాధ్యత ఉండేటందుకు ఈ నిర్ణయం చేయటం జరిగిందని గుర్తిస్తానుకుంటా.

1966 లోని ఒక ప్రధాన విషయం జాతీయ ఉత్పత్తి సంఘం భారత ఉత్పత్తి సంవత్సరాన్ని జరపటం. ఇంతవరకు పరిశ్రమలకు మాత్రమే వర్తింప జేస్తూ వస్తున్న ఈ ఉత్పత్తి అనే నిర్వచనాన్ని ఇప్పుడు వ్యవసాయానికి కూడా విస్తరింప జేయటం ముఖ్యమైన సంగతి.

వైద్య-విద్యావసతులు అభివృద్ధి

చెవి, ముక్కు, గొంతు హాస్పిటల్‌కు ఇప్పుడు దాని భవనం దానికి సమకూర్చబడింది. ఇందుమూలంగా ప్రథమ శ్రేణికి చెందిన అధునాతన హాస్పిటల్‌గా ఇది అభివృద్ధి చెందగలుగుతుంది.

కాకినాడ, విశాఖపట్నం, వైద్య కళాశాలల్లో అదనంగా ప్రాథమికల్, ట్యూటర్లు వగైరా ఉద్యోగాలను మంజూరు చేయటం జరిగింది.

హైదరాబాదులోని గాంధి వైద్య కళాశాలలోను, గుంటూరు వైద్య కళాశాలలోనూ రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సు ప్రారంభించబడింది.

వివిధ హాస్పిటల్స్‌లో మంచాల సంఖ్యను పెంచటంతోపాటు, వచ్చే ఏడాది కార్యక్రమంలో జిల్లా, తాలూకా హాస్పిటల్సుకు చాలా వాటికి ఎక్సు—రే యంత్ర పరికరాలు సప్లయి చేయబడుతై. లహారానికి, హాస్పిటల్ అవసరాల కొనుగోలుకు వచ్చే ఏడాది బడ్జెట్‌లో అదనంగా రూ. 39 లక్షల కేటాయింపబడినై.

ప్రజారోగ్య విషయంలో మలేరియా, మశూచి, బోదకాలు వగైరా వ్యాధుల నిర్మూలన లాంటి వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు, కుటుంబ నియంత్రణ పథకాల విస్తరణకు బడ్జెట్‌లో తగు కేటాయింపు చేయబడింది.

బస్తీలో మంచినీటి సప్లయి మురుగు పారుదల విషయంలో మూడవ ప్రణాళికలో ప్రారంభించిన 38 పథకాల్లో 27 ఈ ఏడాది ముగింపులోపుపూర్తి కావచ్చు. మిగతా 11 పథకాలు 1966—67లో కొనసాగబడతై. వీటిలో కొన్ని— విశాఖపట్టణంలోని తాడిపూడి జలాశయం, హైదరాబాద్‌కని ఉద్దేశించిన మంజీరా నీటి సప్లయి పథకం, ఖమ్మం నీటి సప్లయి పథకం—విజయవాడ, ఏలూరు బస్తీలకు మురుగు పారుదల పథకాలు, వరంగల్‌కు నీటి సప్లయి పథకం, ఇసికాక పరికొబ్బి పథకాలు. పంటేరా నీటి పథకం ఇంచుమించు పూర్తి అయినట్టే, ప్రయోగాలు కూడా జరుగుతున్నాయి. తాడిపూడి జలాశయం కూడా వచ్చే ఏడాది పూర్తికావచ్చు. ఈ రెండు పథకాల మూలంగా, పరిశ్రమలకు కావలసిన నీటి లభ్యతలు చాలా వరకు తీరుతై.

విద్య

ప్రస్తుతం ఉన్న విద్యా సంస్థలను విస్తృత పరచటానికి ఉన్నత స్థాయికి అభివృద్ధి పరచటానికి కావలసిన మొత్తాలు వచ్చే ఏడాది బడ్జెట్‌లో కేటాయించబడినై. లక్ష్యాలు దిగువ సూచింపబడినై—

ప్రాథమిక—వయస్సు స్థాయి	50,000
మాధ్యమిక—వయస్సుస్థాయి	40,000
సెకండరీ స్థాయి	30,000
విశ్వవిద్యాలయ స్థాయి	4,000

ఇంజనీరింగు కళాశాలల విషయంలో అదనంగా 170 సీట్లను, పాలిటెక్నిక్కుల విషయంలో 310 సీట్లను ఏర్పాటు చేయటానికి తగిన కేటాయింపు చేయబడింది.

తెలుగు బోధనాభాషలో కళాశాల

మన ప్రభుత్వ నిర్వహణలో తెలుగును అధికార భాషగా అనుసరించటం మన విధానం. ఈ సందర్భంలో తగు చర్యలు తీసుకొన బడుతున్నాయి. ఈ సందర్భంలో, రాజధానిలో తెలుగు బోధనా భాష కళాశాలను ఏర్పాటు చేయాలని ఒక పంథం చేసిన ప్రతిపాదనకు నేను స్వాగతం పలుకుతున్నాను ఈ బోధనా భాషలో విద్య పొందిన అభ్యర్థులు, తెలుగును అధికార భాషగా ప్రవేశ పెట్టాక ప్రభుత్వ పరిపాలనలో బాధ్యతలను నిర్వహించటానికి తగు సమర్థులుగా ఉంటారు.

అయితే ఇలాంటి వ్యవహారం జయప్రదంగా జరగాలంటే, కొత్త కళాశాలలో బోధించవలసిన ఎకనామిక్సు, పబ్లికు అడ్మినిస్ట్రేషన్, సివిక్సు, హిస్టరీ వగైరాల పాఠ్య పుస్తకాలను తెలుగులో రచయారుచేయటానికి తగు చర్యలు తీసుకోవాలి. ఇందునిమిత్తము రు. 50,000 అను కేటాయించాలని నిశ్చయించటం జరిగింది.

రోడురవాణా సంస్థ

గడచిన సంవత్సరం రోడ్డు రవాణాసంస్థ మంచి అభివృద్ధిని సాధించింది. దాని రాబడి స్థూలంగా 1964—65 లోని రు. 1063 లక్షలనుంచి ఈ ఏడాది రు. 1241 లక్షలకు పెరిగింది. వచ్చే ఏడాది బడ్జెట్‌లో రు. 1537 లక్షల రాబడికి తగు కేటాయింపు చేయబడింది. అయితే కరువుప్రభావం నివరించటం మూలంగా ఉద్యోగుల జీతాల్లో పెరుగుదలవలన, పెర్సు భరిత పెరుగుదలవలన, లోగో ఆయిల్,టైరు కొనుగోలు, ఇతర వస్తువుల ధరల పెరుగుదల వలన నిర్వహణ ఖర్చు బాగా అధికమైంది. ఎక్సైజ్, డ్రైవింగ్ లైసెన్సులు వగైరాల మీద పెరుగుదల, రిజిస్ట్రేషన్లు 19 4-65లో రు. 8 లక్షల వృద్ధి లాభం కలిగింది. ఈ ఏడాది రిజిస్ట్రేషన్లకు సంబంధించి రు. 15 లక్షల లాభం రావచ్చు. 1966—67కు రు. 40 లక్షల లాభం రాగలదని అంచనా.

1964 మార్చి నెలాఖరుకు బస్సుల సంఖ్య 1986. ఇది ఈ సంవత్సరం 2120 కు పెరగవచ్చు. అలాగే 1964—65 లోని బస్సు మార్గాలు 1046 లక్షల కిలోమీటర్లు. ఇవి 1965—66లో 1161 లక్షల కిలోమీటర్లకు పెరుగవచ్చు. 1966—67లో 68కొత్త మార్గాలను ప్రారంభించాలని ఉంది.

ఆర్థికంగా గడ్డుస్థితి

నాల్గవ ఆర్థిక సంఘపు సిఫార్సుల సంగ్రహపాటాన్ని క్రితం శాసనసభా సమావేశంలో గౌరవ సభ్యులకు అందజేశాం. వచ్చే ఏడాది బడ్జెట్‌కు సంబంధించినంతవరకు వాటి తక్షణ ఫలితాలు ఇలా ఉంటై.

	1965—66 సవరించిన అంచనాలు (మూడవఆర్థిక సంఘపు తీర్పుకు అనుసరించి) (రు. కోట్లు)	1966—67 బడ్జెట్ అంచనాలు (నాల్గవ ఆర్థికసంఘపు తీర్పునుపు అనుసరించి)
రాబడిపన్నులో వాటా	9.49	9.61
కేంద్ర ఎక్సైజు సుంకాల్లోవాటా	8.22	12.30
అదనపు ఎక్సైజు సుంకాల్లో వాటా (అమ్మకంపన్ను స్థానే)	3.26	3.34
ఎస్టేటుసుంకంలోవాటా	0.60	0.79
రైల్వే రుసుములపై పన్ను స్థానే గ్రాంటు	1.11	1.47
రాజ్యాంగపు 275వ మాత్రం ప్రకారం సహాయపు గ్రాంటు	9.50	13.51
మొత్తం	32.18	41.02

పై పరిశీలనబట్టి, రాష్ట్రప్రభుత్వానికి వికరంగా లభించే అదనపు ప్రయోజనం ఏడాదికి సుమారు రు. 8.84 కోట్లు ఉండవచ్చునని తెలుస్తుంది.

సాధనా సదుపాయాల పరిస్థితి

ఇంతకుముందునే చెప్పినట్లు1965—66 సంవత్సరం రు. 6.13 కోట్ల లోక్కువ నిల్వతో ప్రారంభమైంది. బడ్జెట్‌లో అనుకున్న రిసోర్సు పెట్టుబడి తరుగుదలకు తగిన మినహాయింపులు చేశాకకూడా పరిస్థితి అదుపులో ఉండగలదని ఎమోలుగా అనుకోవచ్చు. కాని రోజులు గడవటంతో సాధనా సదుపాయాల పరిస్థితి క్షీణిస్తున్నట్లు తెలియవచ్చింది. అందుకు కారణాలు :—

1. జాతీయ అత్యవసర పరిస్థితి ఫలితంగా అనుకోకుండా ఏర్పడిన ఆర్థిక అవసరాలు.
2. అత్యవసర పరిస్థితి ఫలితంగా ఏర్పడిన ద్రవ్య పరిస్థితి మూలంగా బహిరంగ మార్కెట్లు అప్పుల్లో తగ్గుదల.
3. కొన్ని అంశాల విషయంలో కేంద్ర సహాయాన్ని మంజూరుచేయటంలో కాలహరణం
4. అధికాపోలోత్పత్తికని

"స్వతంత్రనాగభూమికి అంగీకరించండి"

ప్రధాని ఇందిరాగాంధి స్పష్టీకరణ : నాగనాయకులతో చర్చలపై వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 :

నాగభూమి అంతటా హింసాదౌర్జన్యాలను విడనాడి, శాంతి పరిస్థితులను నెలకొల్పే వరిష్కారాన్ని సాధించడంలో కొంత వాస్తవమైన అభివృద్ధి వచ్చే ఏప్రిల్‌లో నాగనాయకులతో జరిగే సమావేశంలో కనిపించగలదనే తాము ఆశిస్తున్నట్లు ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించారు.

నాగనాయకులతో తాము జరిపిన చర్చల గురించి లోక్‌సభలో నిన్న ప్రధాని ఒక ప్రకటన చేస్తూ, నాగభూమిని అభివృద్ధిపరచి చేయడంలో అన్ని వర్గాల వారులు తమ పాత్రను నిర్వహించడానికి అన్నిటికి మన్నన్నమైన మార్గం ఏర్పడగలదన్నారు.

ఇటీవలే ఒకరికొకరు ఒకరికి ఏర్పడిన అపనమ్మకాలు ఇలా సమావేశంవల్ల కొంత మేరకు తొలగిపోయాయన్నారు.

నాగనాయకులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తారనే తమకు నమ్మకం ఏర్పడిందనీ, 1964 తొమ్మిదిలో ఏర్పాటు చేసికొన్న ఒప్పందాన్ని అమలు చేయాలనీ, హింసా తత్వంతో నిలిచివేయాలనీ వారు మనస్ఫూర్తిగా అభిలషిస్తున్నట్లే ఉన్నదన్నారు.

శాంతిని కాపాడవలసిన అవసరాన్ని గురించి ఆస్తి, ప్రాణ నష్టాలను కలిగిస్తున్న దుర్ఘటనలను నిలిచివేయవలసిన అవసరాన్ని గురించి తాము ప్రధానంగా చర్చించామని ప్రధాని తెలిపారు.

నాగ ఉద్యమాలను విడుదల చేయాలనే శాంతిసంధానం చేసిన మాటేమి ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

ఈ ప్రకటనపై మాట్లాడవలసిందిగా పక్షాలను కోరడానికి ముందు, యిది చాలా సున్నితమైన విషయం కాబట్టి సహనంతో వ్యవహరించవలసిందిగా ఉప సభాపతి శ్రీ కృష్ణమూర్తిరావు పక్షాలను కోరారు.

నాగ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అలాకుయ్ చేసిన కొన్ని ప్రకటనలను ప్రస్తావించి శ్రీమతి గాంధి యిలా అన్నారు: "భారత దేశంతో సంబంధం లేకుండా తమకు ప్రత్యేక నాగ భూమిని యివ్వాలని నాగనాయకులు మొదటినుంచీ కోరుతున్నారు. కాని మేము యిందుకు ఏనాడో అంగీకరించలేదు. ఇప్పటికి కూడా అంగీకరించం. చర్చల ఉద్దేశం ఏమంటే— ఉభయులమధ్య ఉండే కొన్ని సందేహాలను అపోహలను తొలగించడం ఈ సందేహాల నివృత్తి చేసికొంటే మందుకు పోగలము."

శ్రీ హెంబారువా మాట్లాడుతూ ఇలా అన్నారు: "రక్షణ, ఆర్థిక, విదేశవ్యవహారాలను మాత్రం కేంద్ర ప్రభుత్వం తన అజ్మాయిషీలో పెట్టుకొని, నాగలాండ్‌కు మరికొంత స్వతంత్ర ప్రతిపత్తి యివ్వాలని శాంతి సంఘం సభ్యుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ చెప్పారు. స్వాతంత్ర్యానికి తక్కువైనదేదీ తమకు అంగీకారం కాదని నాగలాండ్ ప్రభుత్వ విదేశాంగమంత్రిగా చెప్పుకొంటున్న వ్యక్తి అన్నారు. భారత రాజ్యాంగం పరిధిలో మాత్రమే నాగ సమస్య పరిష్కారం కావాలని నాగ నాయకులకు ప్రధానమంత్రి స్పష్టం చేశారా?"

శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ, ఇలాంటి విషయం ఏది చర్చలో రాలేదనీ చర్చలను కొనసాగించేందుకు తగిన వాతావరణాన్ని మరిన్నాళ్లకు కలుగజేయడమే యిటీవలి సంప్రదింపుల ఉద్దేశమనీ చెప్పారు.

శ్రీ ద్వివేది ప్రశ్నకు ప్రధాని జవాబిస్తూ, వచ్చే సమావేశంలో ఎవరెవరు పాల్గొనాలిగాని, ఆ సమావేశం జరిగే తేదీని గురించిగాని నిర్ణయం జరుగలేదన్నారు.

నాగ నాయకులు స్వాతంత్ర్యాన్ని చాలా ఏళ్లుగా కోరుతున్నారనీ, అయితే యీ విషయాన్ని ప్రత్యక్షంగా తమకు వారు తెలియజేయలేదనీ ఈ విషయం మొన్న చర్చకు రాలేదనీ శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ప్రశ్నకు ప్రధాని సమాధానం యిచ్చారు.

ఢిల్లీ చర్చలపట్ల నాగ ప్రతినిధుల సంతృప్తి

కలకత్తా, ఫిబ్రవరి 21 : "ప్రధాని ఇందిరాగాంధిని మేము వందర్నించటం పార్వతీయమైన పరిణామాలకు దారితీయగలదనే ఆశాభావంతో తిరిగి వెడుతున్నాము" అని ఢిల్లీనుంచి కొహిమాకు వెడుతున్న "నాగ భూమి ఫెడరల్ ప్రభుత్వ ప్రధానమంత్రిని" అని చెప్పుకొనే "కుఘాటో మఖాట్" నేడిక్కడ అన్నారు.

ఆ ప్రకటనను విశదీకరించవలసిందని కోరగా ఆయన నిరాకరించారు.

మరో ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఇటీవలి సంఘటనలపై దర్యాప్తు సంఘం ఏర్పాటుకు తాము అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

రెబెల్ నైకేల్‌స్కాట్ ప్రకటనచేస్తూ, ఉన్నతస్థాయి వ్యక్తుల మధ్య సమావేశం ఏర్పాటయితే మరుక్షణ లక్ష్యం నెరవేరిందనిలన్నారు.

ఉఖ్రుల్ ప్రాంతంలో గ్రామాలను దగ్ధం చేశారన్న సంఘటనలపై ప్రధానమంత్రి వ్యాయవిచారణకు ఆదేశించగలరని ఆశిస్తున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

బెల్జియం నాలాండ్‌కు స్వాతంత్ర్యం

లండన్, ఫిబ్రవరి 21 : బెల్జియం నాలాండ్ సెప్టెంబర్ 30వ తేదీ "రిపబ్లికు అప్ బెల్జియం" అనే పేరుతో స్వతంత్రదేశంగా ఏర్పడుతుందని, బ్రిటిష్ సంబంధాల సహాయ మంత్రి లార్డ్‌లాంగ్‌ఫోర్డ్ నేడిక్కడ ప్రకటించారు.

హంగరి ప్రధాని శ్రీ గ్యులాకల్లయ్ యీ నెల 20 వ తేదీన భారత రాజధానికి వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంలో ఆయనకు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఘనస్వాగతమిచ్చారు.

శాస్త్రి కిశాసనమండలి జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి నేటి మధ్యాహ్నం శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అకాలమృతికి గాఢ సంతాపం వెల్లడిస్తూ తీర్మానించింది. ఆయన భారతదేశ సర్వతోముఖాభ్యుదయానికి చేర్చిన నిస్వార్థ సేవకు, త్యాగనిరతికి జోహార్లు అర్పించింది.

సభాధ్యక్షుడు శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని రెండు నిమిషాలు మౌనవ్రత పాటించి శ్రద్ధాంజలి ఘటించినప్పుడు సభ ఆమోదించింది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెసు నాయకుడుగా మంత్రిగా, ప్రధాన మంత్రిగా స్వర్గీయ లాల్‌బహదూర్ దేశ సౌభాగ్యానికి గౌరవ పరిరక్షణకు, దేశ సమగ్రతకు, చేసిన సేవలను, నిరాడంబరత్వాన్ని, తదితర సద్గుణాలను ప్రస్తుతించారు. శ్రీ శాస్త్రి జీవితాన్ని ఆదర్శంగా పెట్టుకొని, నేటి రాజకీయ నాయకులుఆయన ఉన్నత ఆశయ సాధనకు కృషి చేయగలరని ఆశిస్తున్నామని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు, శ్రీ మక్దుమ్ మొహియుద్దీన్, శ్రీ లాల్‌బహదూర్ శాంతి సాధనకు, చేసిన కృషిని ఆయన ఉత్తమ లక్షణాలను కొనియాడారు.

శ్రీయుతులు వి. పి. రామచారి, శీలం సిద్ధారెడ్డి, ఎన్. రామకృష్ణయ్య, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ కూడా మాట్లాడుతూ శ్రీ శాస్త్రి కుటుంబానికి, తమ సంతాపసానుభూతులను వెల్లడించారు.

అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, పేదరాలిటి పెచ్చిది, అజాత శత్రువు అనిపించుకొన్న స్వర్గీయ లాల్‌బహదూర్ అడుగు జాడలలో ప్రస్తుత నాయకులు నడువగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

వియత్నాంపై చర్చలకు చైనాను ఆహ్వానించాలి

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ సూచన

పారిస్, ఫిబ్రవరి 21 :

చైనాకు కూడా వియత్నాం శాంతి సంప్రదింపులలో పాల్గొనే అవకాశం కల్పించాలని ఫ్రాన్స్ అధ్యక్షులు శ్రీ డిగాల్ నేడిక్కడ సూచించారు.

శ్రీ డిగాల్ కొత్తగా మళ్లీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తర్వాత యిచ్చిన తొలి పత్రికా విలేఖరుల సమావేశంలో పై ప్రతిపాదన చేశారు.

వియత్నాం విషయంలో సంప్రదింపులకు నాంది పలుకు ప్రపంచ "అగ్ర రాజ్యాల" మధ్య పరస్పర సంబంధాలు ఏర్పడటంతోనే కాని తొలగదని అంటూ ఆయన బదద రాజ్యంగా చైనాను పేర్కొన్నారు.

1954 జెనీవా మహాసభలో పాల్గొన్న బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, సోవియట్ యూనియన్ చైనాలు, తిరిగి సంప్రదించుకుని అక్కడ (వియత్నాంలో) శాంతిని నెలకొల్పే యత్నం చేయాలని ఆయన అన్నారు.

వియత్నాంలో విదేశీ జోక్యం ఉండరాదని, ఆ దేశం తటస్థంగా ఉంచి వేయబడాలని, ఆయన మరోకసారి విజ్ఞప్తి చేశారు.

ఆయన యీ సందర్భంలోనే బరోపాలో రాజకీయ ఐకమత్యం ఉండవల్సిన అవసరతను నొక్కి చెప్పారు. ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి యింకా ఉన్నదే కాని ఫ్రాన్స్‌కు మాత్రం దానిని అమలు చేస్తున్న పద్ధతులు అంత తృప్తికరంగా లేవు. క్రమేపీ ఫ్రాన్స్ నాటోకు చెందిన సైన్యాల సంబంధాలను ఉపసంహరించుకోవచ్చును. అని కూడా ఆయన చెప్పారు.

"1969లో నాటో ఒప్పందం తీరిపోయేటంత వరకు ఆ 'కూటమి'కి విశ్వాస పాత్రంగా ఉంటాము కాని క్రమేపీ మేము నాటోకు సంబంధించినంత వరకు మార్పులు చేసుకుంటూనే ఉంటాము. ఇప్పుడున్న "నాటో" ఏర్పాటు పరిస్థితులకు అనుగుణంగా లేదు." అని శ్రీ డిగాల్ స్పష్టం చేశారు.

ఫ్రాన్స్ యిలా నాటోకు దూరంగా పోతూ ఉండటానికి కారణం ఫ్రాన్స్ సైనిక సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించుకోటమూ, ఫ్రాన్స్‌లో ఉన్న విదేశీ వ్యవహారాలపై ఫ్రాన్స్ అజమాయిషిని వెనక్కు తెచ్చుకోడమూ అని ఆయన వివరించారు.

అంతేకాదు, ఫ్రాన్స్‌లో గల రేవులు విమాన స్థావరాలు, రాదారులు ముప్పుగు నని అమెరికా రక్షణ వ్యవస్థలో బాగాలే అయి ఉంటే, ఫ్రాన్స్‌కు వియత్నాం, క్యూబా, కొరియా వంటి యుద్ధాలలో తలదూర్చే ప్రమాదం ఏర్పడుతున్నది అని ఆయన అన్నారు.

"సమిష్టి విపణి"లో మరో కొత్త సభ్యుడు చేరినందువల్ల బరోపా సమైక్యత సంఘటిత శక్తి పెరుగాలే అవకాశాలుంటే, అందుకూ, సమిష్టి విపణి దేశాల సభ్యులు రాజకీయ చర్చలకు పిలువనందన జేస్తే అందుకూ కూడా ఫ్రాన్స్ సంసిద్ధమేనని శ్రీ డిగాల్ అన్నారు.

శ్రీ డిగాల్ మొరాకో ప్రతిపక్ష నాయకుడు మహ్దీబెన్‌బార్కా అదృశ్యమైన విషయం ప్రస్తావించారు. ఈ విషయంలో ఫ్రాన్స్‌కు కలిగిన అపవాదును బాపే ప్రయత్నాలే చేయకుండా పూరుకున్నందుకు ఆయన విమర్శించారు. మొరాకో అంతరంగిక వ్యవహారాల మంత్రి జెనరల్ మహమ్మద్ ఔఫ్కిర్, తన దేశపు ప్రతిపక్ష నాయకుడు అదృశ్యమైన ఉదంతానికి కారణభూతుడని, ఆతనే యీకు ప్రమాదకరమైన ప్రధాన నాయకుడని శ్రీ డిగాల్ అన్నారు.

లడక్ రక్షణ

రాజ్యసభలో శ్రీ చవాన్ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి21: కాశ్మీర్‌లోని సైనిక దళాలను, 1949 యుద్ధ విరమణ ఒప్పందంలోని ప్రమాణానికి తగ్గించటానికి భారత్, పాకు చేసుకున్న ఒప్పందం చైనా ముప్పును ఎదుర్కొనడంలో లడక్ రక్షణకు భంగకరం కాబోదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

కాశ్మీర్‌లో సేనల తగ్గింపుపై ఉభయ దేశాలు ఒప్పందానికి వచ్చినప్పటి విషయంపై శ్రీ అటల్‌బిహారి వాజపేయీ, శ్రీ జగన్‌నారాయణ్‌లు ప్రవేశపెట్టిన సవాధాన తీర్మానానికి సమాధానం యిస్తూ శ్రీ చవాన్ పైవిధంగా అన్నారు. పాకిస్తాన్ వారు తమ దేశంలో మొత్తం మీద సైనిక బలాన్ని పెంచేట్లయితే, మనం ఆ విషయం గమనించకతప్పదు. మన దేశంలోకూడ రక్షణ సన్నాహం కొనసాగిస్తాం అని శ్రీ వాజపేయీకి రక్షణమంత్రి తెలియజేశారు.

కాశ్మీర్‌లో సైన్యాన్ని 1949 యుద్ధ విరమణ ఒప్పందంలో పుర్కొనించిన ప్రమాణానికి తగ్గించాలని సైన్యాధిపతులు వచ్చిన నిర్ణయానికి, రాజకీయమైన నిర్ణయం మద్దతు ఉందని రక్షణమంత్రి తెలిపారు.

——o:o——

శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 20 : రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో, అమెరికా నౌకాదళాధిపతిగా పని చేసిన అడ్మిరల్ చెస్టర్ నిమ్మిట్జ్ తన 80వ ఏట యిక్కడ మరణించారు.

చైనా అణ్వస్త్రపాటవం పెంపుదల యత్నాలు

తీవ్ర పరిణామాలకు దారి తీయగలదని లోక్‌సభలో స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

అణ్వస్త్ర శక్తిని పెంపొందించుకోనేందుకు చైనా చేస్తున్న ప్రయత్నాలవల్ల భారత ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదనీ, చైనా దురాక్రమణ, విస్తరణ విధానాల దృష్ట్యా యీ ప్రయత్నాల ప్రభావం ఆసియా పైనా, ప్రపంచంపైనా ఉంటుందని నేడు లోక్‌సభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

శ్రీ ఎం. ఎల్. ద్వివేది ప్రభృతులు అడిగిన ప్రశ్నకు శ్రీ స్వరణ్‌సింగ్ యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పై విషయం పేర్కొన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం పైనా, అణ్వస్త్రాలను, పరీక్షలను నిషేధించడంపైనా, పటిష్ఠమైన అంతర్జాతీయ వ్యవస్థ ఆధ్వర్యంలో పూర్తి నిరాయుధీకరణ పైనా శీఘ్రమే ఒప్పందం కుదుర్చుకోవలసిన అవసరంచైనా ప్రయత్నాలువల్ల కలుగుతోందని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీస్వరణ్‌సింగ్ చెప్పారు. జెనీవాలో జరుగుతున్న నిరాయుధీకరణ సమావేశంలో ఈ విషయాలలో భారత దేశం తన కృషిని కొనసాగిస్తూనే ఉన్నదన్నారు.

పారిస్‌లో జరిగిన ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటమి సమావేశంలో చైనా అణ్వస్త్ర శక్తిని గురించి అమెరికా రక్షణమంత్రి చేసిన ప్రకటన ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని శ్రీ ద్వివేది ప్రభృతులు ప్రశ్నించారు.

చైనాకు అణ్వస్త్ర వాహక విమానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : చైనా, 50 కిలోటన్నుల అణు బాంబును తీసుకుని పోగల యంత్రాల సౌలభ్యాన్ని కలిగి ఉన్నదని ఒక దూరప్రాచ్య నూడదారి పట్టి కనుగొన్నది.

ఈ వార్తను అమెరికన్ వాణిజ్యక న్యూస్ వీకు చేసింది.

ఈ అణ్వస్త్ర వాహక విమానాలు, సైగాన్‌లోను తైపేలోను జపాన్‌లోను గల అమెరికన్ స్థావరాలపైకి పోగల శక్తి గలవని ఆ పత్రిక వ్రాసింది.

నెహ్రూ గ్రంథాలు ప్రచురణ

లోక్‌సభలో రాజ్‌బహదూర్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ప్రభుత్వ ప్రచురణల విభాగంలో, జవహర్‌లాల్ నెహ్రూ గ్రంథాల ప్రచురణకు ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయుటకు, ప్రతిపాదన తుదిరూపం దిద్దేదశలో వున్నదని, కేంద్ర రేడియో సమాచార మంత్రి శ్రీరాజబహదూర్ నేడు లోక్‌సభలో తెలియపరచారు. ఈ గ్రంథాల ప్రచురణకు, రు.57.5లక్షలు ఖర్చు కాగలదు. ఇవి పూర్తి అగుటకు 7 సంవత్సరాలు పడుతుందని అనుకుంటున్నారు. నెహ్రూ గ్రంథాలను40 సంపుటాలలో ప్రచురిస్తారు. ఒక సంపాదక వర్గం ఏర్పాటు అవుతుంది. వారు, పత్రికలు పరిశీలన జరిపి, ప్రచురణ చేయవలసినవాటిని ఎన్నిక చేస్తారు.

నెహ్రూ, రాజేంద్రప్రసాద్‌ల మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలనుకూడా, ప్రచురణకీయ కుంటారా అన్న శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ ప్రశ్నకు తిసికోవటం జరుగవచ్చని మంత్రి అన్నారు.

ఈ ప్రచురణ ప్రైవేటు రంగానికి వదలకూడదా? అన్న ఒక ప్రశ్నకు పండితనెహ్రూ రచనలు జాతి అంతటికి అమూల్యమైనవనీ, యీ విషయంలో ప్రైవేటు, పబ్లికు రంగాల ప్రసక్తి లేదని గట్టిగా జవాబు ఇచ్చారు.

——o:o——

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి రైతుమహాసభ ఈ నెల 23, 24, 25 తేదీలలో తాడేపల్లి గూడెంలో జరుగుతుంది. శ్రీయుతులు తేజసింగ్ స్వతంత్ర, బి. ఎ. అహమ్మద్, పసలివేకుండస్వామి, తెన్నేటివిశ్వనాథం, రావి వారాయణరెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య పై. వి. కృష్ణారావు ప్రభృతులు ఈ సభలలో పాల్గొంటారు.

పశ్చిమగోదావరిజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ - ఏలూరు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన వస్తువులు సరఫరా చేయుటకుగాను సీలువేసిన కొటేషన్లు కంట్రాక్టర్లనుండి 28-2-66 మధ్యాహ్నము 3—00 గంటలలోగా అందునట్లు ఈ క్రింది సంతకముదారునికే కోరబడుచున్నవి.

1. 1½" సైజు హాండ్ బ్రోకన్ గ్రనైట్ కంకర, సుమారు 60 యూనిట్లు (ఎం. డి. ఎస్. ఎస్. స్పెసిఫికేషన్ నెం. 5 (సవరణ) (కత్తెరు క్వారీ)

2. ¾" సైజు గట్టి బ్లూ గ్రనైట్ కంకర, (ఎం.డి.ఎస్.ఎస్. స్పెసిఫికేషన్ నెం.30 ప్రకారం) సుమారు498 యూనిట్లు.(కత్తెరు క్వారీ)

3. గోదావరి ఇసుక (మంచిది, అభ్రమైనది. ఆర్. సి. సి. పనికి పనికివచ్చు ముతక ఇసుక వెంటనే పనికి ఉపయోగపడునట్లుగ వుండవలెను. సుమారు 265 యూనిట్లు.

4. వల్లకెర్ల సమీపం ఎర్రకాల్వలోని ఇసుక (మంచిది, అభ్రమైనది. ఆర్. సి. సి. పనికి ఏర్పర్చుట వగైరాలు లేకుంటే వెంటనే వాడుటకు తగినటువంటిది.) సుమారు 265 యూనిట్లు.

ధరావతు సొమ్ము రు. 1,357 లు. దీనిని కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్,ఏలూరులో పై ఆఫీసుకు చెందినకరెంటు అకౌంటు నెం. 4 లో జమ చేయవలెను. ఏ కారణములు తెలుపకయే అన్ని టెండర్లు గాని లేక ఏ ఒకదానినైనను నిరాకరించుటకు ఈ క్రింది సంతకముదారుడు అధికారము కలిగియున్నారు. తక్కువ మొత్తమునకైన టెండరును అంగీకరించవలయునను నియమమునకు ఈ క్రింది సంతకముదారుడు బద్ధులు కారు.

సరఫరా చేయవలసిన వస్తువులు ఎం. డి. ఎస్. ఎస్. స్పెసిఫికేషను ప్రమాణమునకు సరిగానుండవలెను. స్పెసిఫికేషను ప్రకారము లేని వస్తువులు నిరాకరింపబడును ఇంజనీర్ ఇన్—చీఫ్ వారు అధికారము కలిగియున్నారు.

అంగీకరించబడిన టెండరును వెంటనే ఫెడరేషన్‌తో ఒప్పందము కన్న 45 రోజులలోగా వస్తువులు సరఫరా చేయవలెను

వస్తువులను తాడేపల్లిగూడెంలోని నేషనల్ రైస్‌మిల్‌వద్ద పర్చ్‌సాప్టాలో స్టాక్ చేయవలెను.

ఏలూరు
తే. 6.2.66 } కొమ్మారెడ్డి సూర్యనారాయణ
ప్రెసిడెంటు.

కేంద్ర ఉద్యోగుల కోర్కెల పరిశీలనకు సంయుక్త సంఘం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 :

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెలను, సాధక బాధకాలను పరిశీలించేటందుకు ఒక సంయుక్త సంప్రదింపుల సంఘం యేర్పాటు చేయాలన్న ప్రతిపాదన పై మాసంలో కార్యరూపంలోకి వస్తుంది.

ఉద్యోగుల ప్రతినిధులకు, ప్రభుత్వ ప్రతినిధులకు మధ్య నేడిక్కడ జరిగిన సమావేశంలో వచ్చే నెల యీ సంయుక్త సంఘం యొక్క జాతీయ స్థాయి సమావేశం జరగాలనే నిర్ణయం తీసుకోబడ్డది.

పోతే, యీ సంయుక్త సంఘంలో వచ్చి ఉన్న సమస్యల ప్రాతిపదికగల ప్రధాన కార్యవర్గం ఏర్పాటు చేయబడాలే కాని, క్రాఫ్ట్ యూనియన్ ద్వారా కాకూడదు అన్న విషయం కూడా ప్రభుత్వం అంగీకరించేట్లు తెలుస్తోంది.

ఈ సంఘంలో క్రాఫ్ట్ యూనియన్‌లకు సంబంధం కల్పించడానికి ఒక ఏడాది పోయాక ప్రభుత్వం తరఫున యీ సమావేశంలో శ్రీయుతులు ఎన్. యు.పి. జెనర్జీ, (ఎం.పి.) జి. ఎస్. మెల్కోటే, (ఎం. పి.) ఎస్. సి. సూచన్‌లు పాల్గొన్నారు.

శ్రీ నందా, "ట్రేడ్ యూనియన్ గుర్తింపుకు చెందిన నిబంధనలపై, వారితో సంప్రదించిన తర్వాత అంతిమ నిర్ణయం తీసుకోబడుతోంది"ని చెప్పారు.

ఈ సమావేశంలో "పరిష్కారాల" తీర్పులు ఎం. సం. లకు మారుగా 3 సం.లు మాత్రమే అమలులో ఉండాలన్న విషయం కూడా ఆమోదింపబడినట్లు తెలుస్తోంది.

ఉద్యోగుల తరఫున యీ సమావేశంలో శ్రీయుతులు ఎన్. యు.పి. జెనర్జీ, (ఎం.పి.) జి. ఎస్. మెల్కోటే, (ఎం. పి.) ఎస్. సి. సూచన్‌లు పాల్గొన్నారు.

తుపాకులు వగైరా అమ్మకము

స్టీండర్డ్ మరియు అబ్‌సొలీట్ బోర్డుగల DB/SB తుపాకులు, DB/SB రైఫిళ్ళు, పిస్తోళ్ళు, రివాల్వర్లు, ఆర్టిమెంటల్ మరియు పజల్ లోడింగ్ ఆయుధముల వంటివి మంచిధరలకు మేము కొనగలము. అధికంగా కొనుగోలు చేయుగలవారు లాట్సు నెం. 4837 C/O ఆంధ్రపత్రిక, నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1కి వ్రాయవలెను.

EDUCATIONAL

"Account Test (Andhra Pradesh) for : Executive Officers, Subordinate officers parts I & II; P. W. D., Headmasters' Deputy Inspector's Test. Zilla Parishad Account Test. Postal Tuition Offered. Prospectus Free. Apply to : Account Test institute, Egmore, Madras-8."

ఇండియన్ మ్యూచువల్ జనరల్ ఇన్సూరెన్స్ సొసైటీ లిమిటెడ్,
హెచ్. ఓ 35, మౌంట్ రోడ్, మద్రాస్-2
తమ పాలసీదారులకు ఇంకా మెరుగ్గా సేవ చేయుటకై
పెద్దిబొట్లవారివీధి, గవర్నరుపేట, విజయవాడ-2నందు
డివిజనల్ ఆఫీసు
ప్రారంభించితిమని ప్రకటింప మిక్కిలి సంతసిస్తున్నారు
అర్హులైన జర్నలిస్టులను, ఏజెంట్లుగాను ఎలుకచేయుటకు ఎలుకుబడిగల వ్యక్తులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పై డివిజనల్ కార్యాలయముకే అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపుకొని కోరదగినది

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖ - నెల్లూరు

సూపరింటెండింగ్ యింజనీరుగారి కార్యాలయములో తే 11—3—66 దిన యూ క్రింది పనులకు కె. టు. ఫారములోనీల్లు టెండర్లు ఈ క్రింది విధముగా తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	టెండరుడాక్యుమెంట్లు విలువ	టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేదీ	టెండరు ఫారం పత్రము రుసుము
1	2	3	4	5
1.	నెల్లూరుజిల్లా — కసుపూరు కాలువ (త్రవ్వకం. మైలు 16/2 నుండి 17/0 వరకు.	రు. పై 40.80	4—3—66	రు. 8000/—
2.	మైలు 17/0 నుండి 17/4 వరకు.	40.80	4—3—66	6000/—
3.	మైలు 17/4 నుండి 18/0 మైలు వరకు	40.80	4—3—66	9000/—
4.	మైలు 18/0 నుండి 18/0 మైలు వరకు.	20.40	4—3—66	3200/—

సి. హెచ్. జగన్మోహనరావు,
సూపరింటెండింగ్ యింజనీరు, నెల్లూరు సర్కిల్— నెల్లూరు

చందాదారులకు మనవి

మీరు పంపు మనియార్డర్లు మాకు చేరుటకు వారము రోజులు పైన కాలచ్చుము కాన ఉయిచేపి మీచందా గడువు తీరకముందే సొమ్ము మాకుఅందునట్లు పంపకోరుచున్నాము

ఉత్తరము వ్రాయునపుడును, చందా సొమ్ము పంపునపుడును చందా నెంబరును తప్పక తెలపకోరెదము.

చందా వివరములు ఈ క్రింద వివరించినాము.

★

దినపత్రిక

	పేజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక సంవత్సరం	38_00	46_00
ఆరు మాసాలు	19_00	23_00
మూడు మాసాలు	9_50	11_50
ఒక మాసం	3_25	3_85

★

ఆంధ్రసచిత్ర వార పత్రిక

ఒక సంవత్సరం	18_20	19_25
ఆరు మాసాలు	9_10	9_62
మూడు మాసాలు	4_55	4_80

మేనేజర్,
ఆంధ్రపత్రిక

ది మైసూరు ఇంప్లిమెంట్స్ ఫ్యాక్టరీ, హాసన్
(మైసూరు ప్రభుత్వ సంస్థ)
శ్రేష్ఠమైన సాధనములు, పనిముట్లు తయారు చేయువారు
ఇవి శ్రేష్ఠమైన కార్బన్ స్టీలుతో తయారైనవి
చక్కగా హీట్ ట్రీట్ మెంటు. టెంపరు యివ్వబడునవి,
డెలివరీకి ముందు నిశిత పరీక్షలు చేయబడునవి
సొమ్ముకు తగిన ప్రతిఫలము నిచ్చునవి, దిట్టమైనవి మరియు బలమైనవి
మోటు పనులకు తగినవి, మన్నిక గలవి
వివరములకు నేరుగా ఫ్యాక్టరీకి వ్రాయండి
లేదా
జోనల్ ఏజెంట్లను సంప్రదించండి.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఫాల్గున శుక్లతదియ 1886 సం. ఫిబ్రవరి 23 బుధవారం సూర్యోదయాది తిథి : రా. 11—17; ఉ. భా. రా. 10—3; శేషర్వ్యం: 7—50 వరకు.

1966 సం. ఫిబ్రవరి 24 గురువారం సూర్యోదయాది తిథి : రా. 1—9; శేషతి రా. 10—11; శేషర్వ్యం: ప. 11—14 మొదలు 1—01 వరకు

ఆంధ్రపత్రిక

[illegible] యొక్కరించిన [illegible] తత్వశాస్త్రీయమగు తన మనంబునకగు దా [illegible] పని సేయుటకి [illegible]కును పరమ ధర్మప్రమాణమౌటన్. (వసిష్ఠభారతము

శ్రీ విశ్వావసునామ సం. ఫాల్గున శు॥ తదియ బుధవారం

1966-67 బడ్జెట్

—:o:—

ఆర్థిక మంత్రి డా. చెన్నారెడ్డి 66-67 బడ్జెట్ ప్రతిపాదించారు. ఇందులో కొత్తదనమ్ము లేమీ లేవు; కొత్త విశేషాలు లేవు. ఇందుకు కొన్ని కారణాలు ఉన్నాయి. (1) రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనేక కారణాలవల్ల ఉండవలసినంత బాగా లేదు. అందుకు కారణా లేవో ఆర్థికమంత్రి తమ బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. (2) ఈ సంవత్సరం అనావృష్టిమూలంగా రాష్ట్రం గట్టి దెబ్బ తిన్నది. పంటలు పండటంతో బాటు ప్రభుత్వ ఆదాయం కూడా దెబ్బతిన్నది. దీనికి తోడు అనావృష్టి ప్రాంతాలలో రెమిషన్ ప్రకటించవలసి వచ్చింది. అంతేగాక మధ్యమ ప్రాంతాలలో కరవు [illegible] ఆరంభం చేయవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. (3) మూడవ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం పుష్కలంగా పన్నులు విధించింది. నిరుడు పెద్దగా పన్నుల ప్రతిపాదనలు ఏమీ లేకపోయినా, కొన్ని రకాల పన్నులను మార్పులు చేయడంద్వారా ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకున్నది (4) ఇప్పుడిక ఎన్నికలు దగ్గరకు వచ్చాయి ఈ సంవత్సరం ఇక పన్నులను వేయడం రాజకీయంగా ఉచితమైన పద్ధతి కాదు. అందు నాల్గవ ప్రణాళికకోసం ఎక్కువగా పన్నులు విధించవలసి ఉంటుంది. అవి ఏ విధంగా ఉండాలో ఆలోచించుకోవాలి. లోక్ సంఘంవారు మోటారు వాహనాలపై సుంకాలను కూడా సమిష్టి జాబితాలో చేసి, కేంద్రమే ఆ సుంకాన్ని వసూలు చేసి రాష్ట్రాలకు పంచాలని సూచించారు. ఈ సిఫారసు ననుసరించి కేంద్రం ఏమి చేస్తుందో, రాష్ట్రాల అభిప్రాయాలేమిటో ఇంకా తెలియలేదు. పైగా కేంద్రం తన బడ్జెట్‌లో కొన్ని పన్నులు విధిస్తే విధించవచ్చు ఇన్ని కారణాలు పురస్కరించుకొని ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం కొత్త పన్నులు లేని మిగులు బడ్జెట్ వేసింది.

నిజంగా కేంద్రమే గనుక దాన్దాదాం చేసి ప్రకారం సహాయం చేసి ఉన్నట్లయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంతకన్నా బాగాఉండేది. ముఖ్యంగా చిన్న నీటివనరులకు సంబంధించినవనులు సుష్టుగా జరిగి, ఆహార లోటులను, అటు ప్రభుత్వానికి కూడా ఎంతో విసుగుబాటుగాఉండేది. కాని కేంద్రప్రభుత్వం తగినంత విధంగా సహాయం చేయలేకపోయింది. అదే విధంగా విద్యుత్పత్తి రంగాల విషయంలో కూడా జరిగింది. ఈ రాష్ట్రాలకు ఆర్థిక మంత్రి తమ ప్రసంగంలో చక్కగా వివరించారు. అత్యవసర పరిస్థితివలన ప్రజలపద్దసుండీ మనుకున్నంతగా ఋణం లభ్యం కాకపోవడంవల్ల, కేంద్ర ప్రభుత్వం వలన రావలసిన సహాయం సమర్థవంతంగా లభ్యం కావడం జరిగినందువల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంతవరకు ఒడిదుడుకులకు లోను కావలసి వచ్చింది. ఈ కారణాలవల్ల రాష్ట్ర ప్రభుత్వం ఓవర్‌డ్రాఫ్ట్‌లను తీయవలసివచ్చింది. అయితే ఇట్లా తీసుకొన్న ధనం దుబారా అయితే దోషం అయ్యేది కాని అట్లా జరగలేదు. ప్రభుత్వం ఈ మొత్తములను అభివృద్ధి పనులకు ఖర్చుపెట్టింది. అందువల్ల ఈ రకం ధనం దుర్వినియోగం అని చెప్పడానికి వీలు లేదు. 66-67 బడ్జెట్‌లో ప్రభుత్వానికి ఒక విసులు బాటు చిక్కింది. పూర్వం ఫైనాన్స్ కమిషన్ సిఫారుసులవలన రాష్ట్ర ప్రభుత్వానికి లభిస్తూ వచ్చిన సాలువారి మొత్తంకన్నా 66-67 లో దాదాపు ఇంకా పది కోట్లు మొత్తం అధికంగా లభిస్తుంది. అయితే ఈ ఫైనాన్స్ కమిషన్ సిఫారుసుల ననుసరించిన పంపిణీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన కృషి ఇంకా కొనసాగించవలసి ఉంది. ముఖ్యంగా కార్పొరేట్ పన్నుల వల్ల కేంద్రానికి వచ్చే ఆదాయంలో వాటాకోసం, రాబడి పన్ను ఆదాయంలో జనాభా ప్రాతిపదికగా పంపిణీ పెట్టేట్లు చూపటం విషయంలోను రాష్ట్ర ప్రభుత్వం పూర్వంకన్నా పట్టుదలతో పనిచేయవలసి ఉంది.

రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదనడానికి పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి అధికం కావడం మొదలైనవి గుర్తు. అదేవిధంగా ఎక్కువ నేలలు సాగులోకి వచ్చి పంటలు పెరగటం కూడా ఇందుకు నిదర్శనం. ఇప్పుడు 66 67 బడ్జెట్‌ను చూస్తే, ఈ అంశాలన్నీ ఇందులో విద్యమానం అవుతున్నాయి 66 67 ప్రణాళికా లోటుకు కేటాయింపులను చూచినట్లయితే అభివృద్ధికి సంబంధించిన వ్యయంలో ఒక విధమైన మార్పు గోచరిస్తుంది. అందులో వ్యవసాయ కార్యక్రమాలకు 1773 లక్షలు, నీటిపారుదల కార్యక్రమాలకు 1325 లక్షలు కేటాయించారు. ఈ మొత్తం 3198 లక్షలు. దీనితో, 32 కోట్ల రూపాయలు విద్యుదుత్పత్తి కార్యక్రమాలకు కేటాయించారు. అనగా వ్యవసాయ కార్యక్రమాలకు, నీటిపారుదల కార్యక్రమాలకు ఎంత మొత్తం కేటాయించారో ఒక్క విద్యుదుత్పత్తికిగాను దాదాపు అంత మొత్తం కేటాయించడమన్నది మూడవ ప్రణాళికా కాలంలో ఎప్పుడూ జరగలేదు. మహా అయితే నీటిపారుదల కార్యక్రమాలకు కేటాయించబడిన మొత్తంతో, విద్యుత్కార్యాల మొత్తం సమానంగా ఉండేది. అందువల్ల ఇది విశేషంగా చెప్పుకోవలసిన విషయం అవుతోంది. అయితే ఈ పద్ధతిని ఈ ఒక్క సంవత్సరమే అనుసరిస్తారో, నాల్గవ ప్రణాళిక అంతటా కూడా ఇట్లాగే వుంటుందో తర్వాతగాని చెప్పలేము

బడ్జెట్ అనగానే దానిమీద చర్చలలో సమితులు, ప్రభుత్వాన్ని అది చేయలేదని, ఇది చేయలేదని విమర్శించడంతో సరిపెట్టుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ధరల విషయంలో ఎడతెగని విమర్శ జరుగుతుంది ఒక విషయం ఏమిటంటే మన దేశంలో ధరలపై పెత్తనం రాష్ట్ర ప్రభుత్వాలది అంతగా ఉండదు అదీగాక ధరలు ఒక రాష్ట్రంలో ఒక రాష్ట్రంలో ఆర్థికస్థితి, ఉత్పత్తి లోటును బట్టిగాక దేశం మొత్తం అంతటి పరిస్థితిమీదను ఆధారపడిఉంటాయి. ఇప్పుడు నాగార్జునసాగర్ తాలూకు పని త్వరితం కాగలలక్షణాలు కనపడటమే గాక త్వరలో ఆ ప్రాజెక్టు తాలూకు నీటి వనరుల వినియోగంలోకి కాగలలక్షణాలు కూడా ఉన్నాయి. కనుక రాష్ట్రం పరిస్థితి మరికొంత మెరుగుకాగల అవకాశం కనిపిస్తున్నది.

ఆ ముందు ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను చేబట్టడం కన్నా, రాష్ట్రంలో ఆయా జిల్లాలకు ఎక్కువ మేలును చేకూర్చే చిన్న ప్రాజెక్టులను అధికంగా చేబట్టడం యోగ్యంగా తోస్తుంది. ముఖ్యంగా అనావృష్టికి గురిఅవుతున్న జిల్లాలలో ఇట్టి పనులను త్వరితంగా నిర్వర్తిస్తే ఎంతో మేలు జరుగుతుంది.

—:o:—

పంచదారపై కంట్రోలు

ఎత్తివేయబోమని ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : పంచదారపై కంట్రోలు ఎత్తి వేసే యోచన ఏదీ ప్రభుత్వానికి లేదని చెబు లోక సభలో ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఏ. పి. షిండే ప్రకటించారు.

అయిన యిలా వివరించారు :

ఈ ఏడాది ఎగుమతి కోటాలు 10 శాతం ఎక్కువ ఉద్యమం జరిగింది. రాష్ట్రాలకు యిచ్చే కేటాయింపులో కూడా ఏడు శాతం ఎక్కువ చేయగా, ఈ ఏడాదికి మిగులు నిల్వలు 7.5 లక్షల టన్నులు మాత్రమే కాగలదని తెలిసింది.

పంచదార పరిశీలక సంఘం వారి సిఫారుసు ప్రకారం కనీసం 12 లక్షల టన్నుల అవాంతరపు నిల్వలేనా ఉంటే కాని కంట్రోళ్లు ఎత్తి వేయడం సాధ్యంకాదు.

—:o:—

సవరణ

ఫిబ్రవరి 16 వ తేదీ ఆంధ్ర పత్రిక మొదటి పేజీ 7 వ కాలంలో రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ ఎ. పి. నుబ్బారెడ్డి 15 వ తేదీన శాసనసభలో 'లెవీ' గురించి చేసిన ప్రకటనకు సంబంధించిన వార్తలో, హల్లర్లను, షెల్లర్లను తెలిసుండి మినహాయించిట్లు పొరపాటున ప్రచురించబడింది. ఒక్క హల్లర్లను మాత్రమే ప్రభుత్వం మినహాయించిందని, షెల్లర్లను కాదని పాఠకులు గమనించ ప్రార్థన. ఈ పొరపాటుకు చింతిస్తున్నాం—సం.

భారతదేశంలో బియ్యం ఉత్పత్తి వాడకం వివరాలు

భారత దేశంలో పరిపంట ఎంత పండించబడుతున్నది, ఎంత వినియోగించబడుతున్నది అనే విషయాలను పరిశీలిస్తే ఉత్పత్తిదారుకు, వినియోగదారుకు, ప్రభుత్వానికి తమ తమ యోగ్యతకనుసారం కొన్ని అంశాలు బైటపడుతాయి.

ప్రపంచంలో పరిని పెద్దపరిమాణంగా పండించే దేశాలలో మనకి ద్వితీయస్థానం లభిస్తున్నది. బియ్యాన్ని ఇంత ఎక్కువగా పండిస్తున్నప్పటికీ భారత్ విదేశాలనుండి బియ్యాన్ని దిగుమతి చేసుకుంటూనే ఉన్నది. ప్రపంచంలో గోధుమల తర్వాత పరి విస్తృతంగా పండించబడుతున్నది. ప్రపంచ జనాభాలో సగానికి పగం మందికి బియ్యం ఆహారంగా ఉన్నది. ఒక్క భారతదేశాన్ని గురించి ఆలోచించినా భారత జనాభాలో సగానికి పగం మందికి పరి అన్నం ప్రధానమైన ఆహారంగా ఉన్నది.

1963—64 లో ప్రపంచంలో పరి సంట క్రింద సాగు చేయబడిన మొత్తం ప్రాంతం 8,71,12,000 హెక్టార్లు. ఇందులో ఆసియాలో పరిసంట భూమి 7,76,00,000 హెక్టార్లు. ఇది మొత్తం ప్రాంతంలో 89 శాతం. ఉత్పత్తిని గూర్చి చెప్పుకోవాలంటే 1963—64లో ప్రపంచం ఉత్పత్తిచేసిన బియ్యం 15,43,05,000 టన్నులు. ఇందులో 13,51,56,900 టన్నులను(88శాతం)ఆసియా ఉత్పత్తిచేసింది. ఇందులో చైనా ఉత్పత్తిచేసిన మొత్తాన్ని చేర్చలేదు. 1963లో చైనా 7,84,00,000 టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేసినట్లు అంచనా. చైనా తర్వాత బియ్యాన్ని ఎక్కువగా పండించే దేశం భారతదేశమే.

ప్రాచీనకాలంనుండి భారతలో పరి పండించబడుతున్నది. నేటి భారత్ పండించే అన్ని పంటలలోకి పరి పంటకు ఎక్కువ ప్రాంతాన్ని వినియోగిస్తున్నారు. పంటలను పండించే మొత్తం ప్రాంతంలో బియ్యాన్ని పండించే ప్రాంతం 21 శాతం ఉంటున్నది. ఆహార పంటల క్రింద సాగు చేయబడుతున్న ప్రాంతంలో 30 శాతం ప్రాంతాన్ని, తృణధాన్యాల క్రింద సాగుచేయబడుతున్న ప్రాంతంలో 39 శాతం ప్రాంతాన్ని పరి పంటకు ఉపయోగిస్తున్నారు. మన దేశంలో అనేక రకాల బియ్యాన్ని పండిస్తున్నారు. ఈ రకాలు 5000 మొదలుకొని 6000 వరకు ఉన్నాయి.

'63—64లో భారతే 3,64,89,000 టన్నుల బియ్యాన్ని పండించింది. ఇందులో పశ్చిమబెంగాల్ 52,47,000 టన్నులను, బీహార్ 44,62,000 టన్నులను, ఒరిస్సా 42,38,000 టన్నులను పండించాయి. చివర 11,02,000 టన్నులను పండించింది. అన్నిరాష్ట్రాలకన్నా తక్కువ బియ్యాన్ని పండించిన రాష్ట్రాలు లక్షద్వీప్, గుజరాత్, సంబాయిలు. లక్షద్వీప్ 1,05,000 టన్నులను, గుజరాత్ 4,77,000 టన్నులను, సంబాయి 5,41,000 టన్నులను పండించాయి.

1962 లో భారతలో ప్రజలకు అత్యవసరమైన బియ్యం 3,22,50,000 టన్నులు. ఇది దేశంలోని ఉత్పత్తి, దిగుమతులు చేర్చబడిన మొత్తం. 1950 లో ఈ మొత్తం 2,32,40,000 టన్నుల మాత్రమే. దీనితోపాటు మొత్తం మీద తృణధాన్యాల సరుకు కూడా 4,60,40,000 టన్నుల నుండి 6,36,40,000 టన్నుల వరకు పెరిగింది.

భారత బియ్యాన్ని ముఖ్యంగా అమెరికా బర్మా, తాయిలాండ్, సంయుక్త అరబ్ రిపబ్లిక్ నుండి దిగుమతి చేసుకుంటున్నది. 1948 లో భారత్ 8,81,000 టన్నుల బియ్యాన్ని దిగుమతి చేసుకున్నది. ఇది 1963—64 లో 4,44,000 టన్నులకు తగ్గిపోయింది. 1963—64 లో భారత్ దిగుమతి చేసుకున్న మొత్తం ఆహార ధాన్యాలలో బియ్యం 13 శాతం మాత్రమే ఉన్నది. 1948 లో ఇది 30.5 శాతంగా ఉన్నది.

హెక్టారుకు ఎంత రాలబడి వస్తుందని చూచుకుంటే భారత్ ప్రపంచంలోని పెక్కు దేశాలకన్నా వెనుకబడి వున్నది. మనదేశంలో సగటున హెక్టారుకు 1,000 కిలో గ్రాములు బియ్యాన్ని ఉత్పత్తి చేస్తున్నాము. ప్రపంచం సగటు ఉత్పత్తిలో ఇది 87 శాతం. జపాన్, అమెరికాల్లోని సగటు ఉత్పత్తిలో మూడవంతు మాత్రమే.

గడచిన కొద్ది సంవత్సరాలలో భారతలో హెక్టారు ఉత్పత్తి బాగాపెరిగింది. '57—58లో హెక్టారులో 790 కిలోగ్రాముల బియ్యాన్ని ఉత్పత్తి చేసేవారు. 1964—65 లో ఇది 1090 కిలో గ్రాములకు పెరిగింది. నీటిసౌకర్యాలను ఎక్కువచేసి, ఎరువులను వేయడానికి ఎక్కువగావేసి, ఆధునిక పద్ధతులను ఉపయోగించి ఈ పెరుగుదలను సాధించారు. రసాయనిక ఎరువులు మనకుకొరకడి ఉన్నాయి. అవే గనుక మనకు పుష్కలంగా ఉండి ఉంటే ఇంతకన్నా ఎక్కువ రాలబడిని సాధించగలిగి వుండేవాళ్ళం.

భారతలో పరిసాగులో ఎరువులను వేయటం మిగతా దేశాలతో పోల్చి చూస్తే చాలా తక్కువగా ఉన్నది. ఇది ప్రపంచ దేశాల మధ్యలో పదోవంతు, జపాన్ సగటున ఉపయోగిస్తున్న ఎరువుల మొత్తంలో నూరోవంతు.

భారతలో కూడా ఒక ప్రాంతానికి, మరొక ప్రాంతానికి మధ్య హెక్టారు ఉత్పత్తిలో విపరీతమైన తేడాలు ఉంటున్నాయి. కేరళలో హెక్టారుకు 1,509 కిలో గ్రాముల బియ్యం పండితే, పశ్చిమబెంగాల్‌లో 980 కి. గ్రా., జమ్మూ—కాశ్మీర్‌లో 1,617 కి. గ్రా., మహారాష్ట్రలో 873 కి. గ్రాములు పండుతున్నాయి. ఇది దక్షిణం, తూర్పు, ఉత్తరం, పడమర ప్రాంతాలలో హెక్టారు రాలబడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలు.

బియ్యం వాడకంలో కూడా ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి మధ్య విస్తృతమైన తేడాలు ఉన్నాయి. తూర్పు, మధ్య ప్రాంతాలు, దక్షిణ రాష్ట్రాలలో బియ్యం విస్తారంగా పండించ బడుతున్నవి. ఈ ప్రాంతాల వారు బియ్యాన్ని ఎక్కువగా వాడుతారు. ఉత్తర, వాయువ్య ప్రాంతాలలో గోధుమలను ఎక్కువగా వాడుకుంటారు.

ఒక అంచనా ప్రకారం భారతలోని వివిధ రాష్ట్రాలలో వ్యవసాయం కుంటుంటే తలసరిధాన్యాలు ఈ విధంగా ఉన్నాయి: యు. పి. : రోజుకు 0.55 కేజ్లు, రాజస్థాన్ 0.73, అస్సాం : 0.66, కేరళ : 0.26, పంజాబు : 0.59.

ఇందులో వారు బియ్యాన్ని ఏ మొత్తంలో తీసుకుంటున్నారో చూడాలి. యు. పి.లో సాధారణంగా మనిషి రోజుకు మొత్తం 0.55 కేజ్లు ధాన్యాలను తీసుకుంటున్నారు. ఇందులో బియ్యం వాటా 0.10 కేజ్లు. పంజాబ్ 0.59 కేజ్లు ధాన్యంలో 0.02 కేజ్లు బియ్యాన్ని మాత్రం స్వీకరిస్తున్నారు. రాజస్థాన్‌లో బియ్యం వాడకం బహు తక్కువ. మధ్యప్రదేశ్‌లో మనిషి రోజుకు 0.64 కేజ్లు ఆహార ధాన్యాలను భుజిస్తారు. ఇందులో బియ్యం వంతు 0.26 కేజ్లు.

నేడు బియ్యం కొరత విమర్శకమైన స్థితిని అందుకున్న కేరళలో మనిషి రోజుకు మొత్తం 0.26 కేజ్లు ఆహార ధాన్యాలను మాత్రం తింటాడు. అందులో 0.25 కేజ్లు బియ్యమే.

భారత వ్యవసాయ సమస్యలు :

భారత్ . అమెరికాల సంయుక్త పరిశోధన

భారతదేశం వ్యవసాయోత్పత్తులను, వ్యవసాయోత్పత్తి శక్తికి సంబంధించిన సమస్యలను భారతప్రభుత్వము, అమెరికాప్రభుత్వపు రెండు ప్రతినిధివర్గాలూ కలసి పరిశీలన జరుపుతాయి.

ఈ విషయంలో భారత ప్రభుత్వంతో సహకరిస్తున్న అమెరికాప్రభుత్వం ప్రతినిధి వర్గాలు ఏవంటే : 1. అంతర్జాతీయాభివృద్ధి సంఘం అమెరికా ప్రతినిధివర్గం. 2. అమెరికా వ్యవసాయశాఖ తాలూకు ఆర్థిక పరిశోధన దళం. అమెరికా తాలూకు భారత పరిశీలక దళం డైరెక్టర్ డాక్టర్ విలియం ఇ. హెచ్‌కిన్సు కూడా భారతదేశానికి రానున్నారు. ఈయన ఆర్థిక పరిశీలక దళంలో విశేషానుభవంగల ఆర్థిక శాస్త్రవేత్త.

ఈ పరిశోధన సర్వసూచన దేశాలలో ఆర్థికాభివృద్ధిని త్వరితగతిలో సాధించడానికి ఉపయోగపడే సమాచారాన్ని తెలియజేయడానికి ఉద్దేశించబడిన ప్రపంచ విస్తృత పథకంలో రెండవ దశ. ఈ పథకంలో మొదటి దశేమో, భారతదేశంలోనూ, ప్రపంచంలో వివిధ ప్రాంతాలలోని 25 సర్వసూచనదేశాలలోను వ్యవసాయ రంగం సమస్యలలో తారతమ్య పరిశీలన. మొదటి దశ పరిశీలన విదేశిక గడచిన నవంబర్‌లో ప్రచురితమైంది. దానిని ప్రపంచమంతా శ్రద్ధతో పరిశీలించింది.

ఈ రెండవ దశలో లోగడ మొదటి దశలో జరిపిన తారతమ్య పరిశీలన ఫలితాలేమిటంటే, కొన్ని ఎన్నుకున్న దేశాలలో వ్యవసాయోత్పత్తులను, వ్యవసాయోత్పత్తి శక్తిని అభివృద్ధిచేయడానికగు సాధనాలను, పద్ధతులను తీవ్రంగా పరిశీలించడం జరుగుతోంది. పరిశీలనను మొదటి దశలోకన్నా అత్యంత విపులంగా పరిశీలన జరుపుతారు.

భారతప్రభుత్వం దేశ వ్యవసాయోత్పత్తి శక్తిని జాతి ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో ప్రధాన భాగంగా అభివృద్ధిచేయదలచింది. భారత ప్రభుత్వం ఇటీవలనే రాష్ట్రాలవారీగా, వ్యవసాయోత్పత్తి లెక్కల నివేదికలను పూర్తి చేసింది. అయితే, త్వరగా అభివృద్ధి పొందుతున్న ప్రాంతాలను తర్వాత ప్రాంతాలను విడదీసి, అలా వాటిని విడదీయడానికగు సహజ, పాంతీయ, ఆర్థిక, సాంఘిక వ్యవస్థాది విషయాలను గుర్తించి, వాటిని వ్యవసాయోత్పత్తి అభివృద్ధి కార్యక్రమంలో ఉపయోగపడే రీతిగా ఆ పరిశీలన ఫలితాలను సూచించవలసివుంది.

భారతదేశంలో వ్యవసాయ విస్తరణను పెంచి సంవత్సరాల భారత, అమెరికా ప్రభుత్వాలు ఇప్పుడుకూడా వ్యవసాయోత్పత్తి శక్తిని గురించి ఉమ్మడిగా పరిశోధన జరపాలనే నిర్ణయించాయి. ఈ ఉమ్మడి అన్వేషణలో భారతప్రభుత్వం తరపున వ్యవసాయ మంత్రిత్వ శాఖ, అమెరికాప్రభుత్వ సంస్థలు రెండు ఈ వ్యవసాయోత్పత్తి పరిశోధన పథకంలో పూర్తి సంబంధానికి అంగీకరించాయి.

ఈ పరిశోధన ప్రాథమికోద్దేశాలు :—

1. భారతదేశంలో ఎన్నుకున్న కొన్ని ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తులను, వ్యవసాయోత్పత్తి శక్తిలోనుగల ప్రస్తుత ప్రమాణాలను, ఇటువంటి పార్శ్వాలను పరిశీలించడం. 2. ఆయా ప్రాంతాల ఉత్పత్తిలోను, ఉత్పత్తి శక్తిలోనుగల తారతమ్యాలకు సంబంధించిన ప్రధానమైన, సహజ, పాలితేతరార్థిక, సాంఘిక, వ్యవస్థల కారణంగా మదింపుచేయడం. 3. వ్యవసాయోత్పత్తి పెరుగుదల స్వయం సమృద్ధి సాధనకు, దేశ సామాన్యార్థిక వ్యవస్థకు ఎంతవరకు, ఎలాగు తోడ్పడుతున్నదో దృఢపరచుకోవడం. 4. ఈ పరిశీలన ప్రధాన పరిణామాలను వ్యవసాయాభివృద్ధి విధానాలకు, కార్యక్రమం రూపొందించడం.

లేఖలు

ప్రైమరీ ఎడ్యుకేషన్ (గ్రాంట్స్) కమిషన్

అయ్యా,

ఒకే విద్యార్థులుగలిగి సమాన బాధ్యతలు నిర్వహించే ఉపాధ్యాయుల వేతనాలు, పర్సెంటేజీలు, పెంపు రూల్సు ఒక్కొక్క రాష్ట్రములో ఒక్కొక్క విధంగా ఉన్నాయి. కాబట్టి ప్రాథమిక విద్యావిధానములు అమలులో ఉన్నవి.

అన్ని రాష్ట్రములలోను ఏక విధమైన స్థితులూ స్వరూపములు గల ప్రాథమిక విద్యా విధానమును పటిష్టంగా అమలు జరుపుటకు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల పర్సెంటేజీలు, జీతాలు, పర్సెంటేజీలు, ఒకే విధమైన జీతాల స్కేళ్లు, పర్సెంటేజీలు, త్రివిధ పాఠ్యపుస్తకములు, సెలవు రూల్సు వగైరాలు అమలులోకి తెచ్చి, ఉపాధ్యాయులలో ఉత్సాహ, ప్రోత్సాహములు కల్గించుటకు కేంద్రప్రభుత్వము వివిధ రాష్ట్ర ప్రభుత్వములకు పరోక్షముగా సహకరించవలసి యున్నది.

ఈ కర్తవ్యాన్ని నిర్వహించుటకు "ప్రైమరీ ఎడ్యుకేషన్ (గ్రాంట్) కమిషన్"ను ఏర్పాటు చేసి మనదేశము యొక్క వివిధ రాష్ట్రములలోని ప్రాథమిక విద్యావ్యాప్తికి, అభివృద్ధికి తోడ్పడాలని కేంద్ర ప్రభుత్వాన్ని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను.

పి. ఎరికలరెడ్డి,
ప్రధాన కార్యదర్శి,
మిత ఉపాధ్యాయ సంఘం, ముద్దనూరు.

• • •

కడప-సుగుమంచిపల్లె రోడ్డు మరమ్మత్తు

అయ్యా,

కడప సుగుమంచిపల్లె రోడ్డు 40మైలు 8వ పర్లాంగులో మోరీ క్రిందపడి మరమ్మతు మూడు మాసములు అయినది. యింతవరకు లోపలికి ఎట్టి చర్య తీసుకొనలేదు. బస్సులు లారీలు మోరీ ప్రక్కగా రావాల్సి చాలా యిబ్బందిగా యున్నది. పి. డబ్ల్యు. డి. వారు చర్య తీసుకొనకపోవడము ప్రజలకు చాలా ఆశ్చర్యకరముగా యున్నది. కడపకు ఎక్కువగా పోవు లారీలు కడపనుండి అదోనికి పోవలెనన్నయా రోడ్డు పైనే పోవలయును. ఎక్కువ ట్రాఫిక్ వున్న రోడ్డు మోరీని రిపేరు చేయుంటక ఉండడము సమంజసముగాలేదు. యీ విషయముపై ప్రభుత్వమువారు చర్య తీసుకొనవలెనని ప్రార్థన.

(యామువరం) ఎం. సుబ్బరాయుడు.
(సంయుక్త సదాచార సమితి)

** దినఫలం **

మాసము వ్యవహారాలు : ఫిబ్రవరి 23 బుధవారం—పంచమి. 24 గురువారం—తిథి పంచమిదాటు. నక్షత్రం పంచమి. ప్రయాణాలు : ఫిబ్రవరి 23 బుధవారం—తిథి పంచమిదాటు. నక్షత్రం పూర్వాషాఢ. (అంబయోగం పంచమిదాటు.) 24 గురువారం—తిథి పంచమిదాటు. నక్షత్రం మంచిది. (మృత్యుయోగం పంచమి.)

(నక్షత్రమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మరాశిఫలం : ఫిబ్రవరి 23—అన్ని వ్యవహారాలు అనుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తాయిగాని మీరు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా వృత్తి వ్యాపారాల్లో విఘాతములు కలగగల సూచనలు ఉన్నాయి. కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగిపోవడంవలన చేజిక్కిన అవకాశాలనుకూడా కోల్పోయే ప్రమాదం ఉంది. భాగస్వాములతోకలసివచ్చే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. స్త్రీరాశి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. శుభకార్యాలకు ధన వ్యయం జరుగుతుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

23-2-1966 బుధవారం

(శక సం. 1887 ఫాల్గుణమాసం 4

మేషం

కొన్ని వ్యవహారాల్లో మీరు ఎంత మంచిగా ప్రవర్తించినా అది ఇతరులకు చెడుగానే కన్పిస్తుంది. సహచరులతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అడంబరంకోసం వ్యయం చేస్తారు. భరణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరము.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతుంటాయి. ధనాయం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. బంధువులకు మంచి సమయం. రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

ఆదాయంమాట ఎలా ఉన్నా అన్ని వ్యవహారాల్లోనూ గౌరవప్రతిష్ఠలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా పరిష్కరితాయి. వృత్తిలో ఇతరులకు పోటీ తగ్గుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది. పుష్యమీ నక్షత్ర జాతకులుమాత్రం అనుకూలంగా ఉండదు.

సింహం

ఈ దినంకూడా అనుకూలంగా ఉండదు. వృత్తి వ్యాపారాల్లో ఆందోళనను కలిగించే పరిస్థితులు ఏర్పడుతాయి. ముఖ్యమైన కార్యక్రమాలు భాగస్వాముల విముఖతవలన ఆటంకమవుతుంది. పూర్వా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

పరిస్థితంతా ఎలాగున్నా ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. సాంఘిక కార్యక్రమాల్లో ప్రముఖపాత్రను నిర్వహించగలరు. ఉత్తర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీరు అనుకున్నదే ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. కొన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పుణ్య కార్యాలు చేస్తారు. స్వాతి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకుకూడా లాభదాయకంగా ఉంటాయి. సంతానానికి శుభఫలితాలు లభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. అనూరాధా నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

ధనుస్సు

సామాన్యమైన వ్యవహారాలకుకూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగి కోపం తగదు. సాంఘిక కార్యక్రమాల్లో మార్పులు వస్తాయి. పూర్వ షా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరము.

మకరం

భాగస్వాములతో కలసివెళ్లే వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి ఇతరులకంటే బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కుంభం

ఆర్థిక వ్యవహారాల్లో ఇబ్బందులు పరిష్కరించుకోగలుగుతారు. స్థిరాస్తుల విక్రయం జరుగుతుంది. పుణ్యక్షేత్ర సందర్శనం ఏర్పడుతుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

మీనం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సామాన్యమైన వ్యవహారాల్లో మీ ఆలోచనలకు తగిన ఫలితాలు లభిస్తాయి. సహోదరులతో

బెంగాల్ అసెంబ్లీ సభ్యులమధ్య కొట్లాట

ఒకరికి తీవ్రంగా గాయాలు

కలకత్తా, ఫిబ్రవరి 22:

పశ్చిమబెంగాల్ శాసనసభలోని కొందరు కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యుల మధ్య ఇవాళ పెద్ద కొట్లాట జరిగింది ఫలితంగా ప్రతిపక్ష సభ్యులొకరు నెత్తురుకారేటంత తీవ్రంగా గాయపడ్డాడు మధ్యాహ్నం ఒక గంటసేపు సభాపతి సభను వాయిదా వేసిన వెనువెంటనే ఈ కొట్లాట జరిగింది.

అసలు సభ చాలా ఉద్రిక్త వాతావరణంలో జరగడం చేత పని ఏమీ సాగలేదు.

మధ్యాహ్నం 2—30 గంటలకు శాసన సభ సమావేశం కాగానే, బడ్జెట్ సమావేశ కాలంలో సభ్యులను అరెస్టు చేయనివ్వ అని హామీ ఇచ్చేంతవరకు, శాసన సభ సాగకుండా అడ్డుతగులు నిశ్చయించామని ప్రతిపక్ష సభ్యులు ప్రకటించారు.

కొట్లాటలో శాసన సభలోని పుస్తకాలు, ఇతర సామగ్రి ధ్వంసమైనాయి. ఇద్దరు సభ్యులు తమ కండ్ల జోళ్ళను పోగొట్టుకున్నారు. ఫార్వర్డ్ బ్లాకు సభ్యుడు శ్రీ మనీల్‌దాస్ గుప్తాకు నెత్తురు కారేటంతగా దెబ్బలు తగిలాయి.

సభాపతి బల్లమీది వేర్లాన్ని స్వాధీనం చేసుకొనడానికి కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ముందుకు వెళ్లినప్పుడు, కాంగ్రెస్ సభ్యులు వారిని అడ్డగించడంతో ఈ సంఘటన జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ సభలో లేరు.

ఈ వేళ కొట్లాట జరగడానికి ముందు నిన్నటి సంఘటనలపై ప్రతిపక్ష సభ్యులు ఒకరిమీద సభా హక్కుల తీర్మానం ప్రతిపాదించడానికి కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శంకర్‌దాస్ బెనర్జీకి సభాపతి అనుమతిని యిచ్చారు.

—:o:—

రాజ్యసభ ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థులు

జాబితా ఖరారుకు ఈ నెల 24న పార్లమెంటరీబోర్డు సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—రాజ్యసభకు, రాష్ట్రాల శాసన పరిషత్తులకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల జాబితాను ఖరారు చేసే నిమిత్తం కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఫిబ్రవరి 24 వ తేదీన ఇక్కడ సమావేశ మవుతున్నది.

బీహార్, ఉత్తర ప్రదేశ్‌లు తమ అభ్యర్థుల జాబితాను ఇంకా పంపలేదు. పంజాబ్, మధ్యప్రదేశ్, అస్సాం, రాజస్థాన్‌వంటి రాష్ట్రాలు కొన్ని పేర్లను సూచించాయి. వాటిలోనుంచి అభ్యర్థులను ఎన్నిక చేసే బాధ్యత తమ పార్లమెంటరీ బోర్డుకు వదలి పెట్టాయి.

పంజాబ్‌నుంచి మూడు స్థానాలకు 22 పేర్లు వచ్చాయి.

—:o:—

పంజాబీసుబా ఏర్పాటు సమస్య

నిర్దిష్ట ప్రణాళిక రూపొందిలేదని కామరాజ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—పంజాబీ సుబా సమస్య పరిశీలనకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ నాయకత్వాన ముగ్గురు సభ్యులతో ఏర్పాటయిన కాంగ్రెస్ ఉపసంఘం రెండవ సారిగా నే డిక్కడ సమావేశమైనది.

సమావేశానంతరం శ్రీ కామరాజ విలేకరులతో మాట్లాడుతూ పెక్కు ప్రతిపాదనలు తాము చర్చించామన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించే దశకు తామింకా చేరుకోవలేదని ఆయన చెప్పారు.

ఈ సంఘం కాంగ్రెస్ కార్యవర్గానికి ఒక నివేదికను సమర్పించవలసివుంది. సుబా సమస్యపై తుది నిర్ణయాన్ని తీసుకొనేందుకు కార్యవర్గ సమావేశం త్వరలో జరుగుతుందని శ్రీ కామరాజ అన్నారు.

గత వారం రోజులుగా పెక్కుమంది పంజాబ్ నాయకులు శాసన సభ్యులు ఈ ఉపసంఘం సభ్యులను కలుసుకొని సుబా సమస్యపై తమ అభిప్రాయాలను తెలియజేశారు.

—:o:—

రాష్ట్రపతితో కాంగ్రెస్ అధ్యక్షుని సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నే డిక్కడ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని ఒక గంట సేపు సంభాషణలు జరిపారు.

—:o:—

ఘనా రాయబారుగా ఇందిరాగాంధి నమ్మతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 ఘనా నూతన రాయబారిగా నియమించవలసిందిగా ఘనా అధ్యక్షుడు శ్రీ క్వామే ఎన్‌క్రూమా అందించిన అభ్యర్థనను ప్రధాని ఇందిరాగాంధి అంగీకరించారని.

—:o:—

నేడే శ్రీ స్వరణ్‌సింగ్ భూటాన్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ రేపు ఉదయం భూటాన్ వెళ్లనున్నారు. ఆయన అక్కడ రెండురోజులపాటు వుంటారు.

రక్షణశాఖ శాస్త్రీయ వ్యవహారాల సలహాదారు డా. నూరి భగవంతం ఈనెల 16వ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి 'ఎలక్ట్రానిక్స్ కమిటీ' నివేదికను సమర్పిస్తున్న దృశ్యం. చిత్రంలో కేంద్రమంత్రి మండల కార్యదర్శి శ్రీ ధర్మవీరనుకూడా చూడవచ్చు.

సామ్యవాద వ్యవస్థాపన

శ్రీ రఘురామయ్య వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 22: ప్రజల పాత కాలంలో లేరు. వర్తమాన రాజకీయాలను కన్నుగ్రుడ్డుగా గ్రహిస్తున్నారు. నేను కుల తత్వాలను, ఆంధ్రదేశ పర్యటనలో, తెచ్చి గొట్టే ఉపన్యాసాలను, చేస్తున్నానని ఆరోపణ అర్థరహితమైనదని వారికి తెలుసును అని కేంద్రప్రభుత్వ సాంకేతిక అభివృద్ధి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇచ్చిన "లేక వ్యూ" అతిథి గృహంలోవర్తికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

శ్రీ రఘురామయ్య కుల తత్వాలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తున్నారనికేంద్ర మంత్రి, శ్రీ సంజీవరెడ్డి చేసిన ఆరోపణపై ఏం చెబుతారు అని అడగ్గా, శ్రీ రఘురామయ్య పై విధంగా చెప్పారు.

శ్రీ రఘురామయ్య ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాద్ వచ్చారు. విమానాశ్రయంలో వారికి పలువురు అధికార ఆనధికారులు హృదయ పూర్వక స్వాగతం యిచ్చారు.

రాష్ట్ర శాసన సభకు మీరు వచ్చే ఆలోచన ఏదైనా ఉన్నదా అని ప్రశ్నించగా కేంద్రంలో తాము సుఖంగా ఉన్నామనీ, రాష్ట్ర శాసనసభకు వచ్చే కోరిక లేదనీ శ్రీ రఘురామయ్య జవాబిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన బాగా ఉన్నదని మీరు తృప్తి చెందుతున్నారా అని ఒకరు అడుగగా కాంగ్రెసువ్యవస్థలోను, పరిపాలనలోనూ కూడా ఎప్పుడూ ఇంకా మెరుగు చేసే అవకాశాలు ఉంటాయని శ్రీ రఘురామయ్య చెప్పారు. కాలం గడచిన కొద్దీ పరిపాలనా వ్యవస్థను మెరుగుపరిచే పద్ధతులు తడుతూఉంటవని ఆయన అన్నారు. రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థులను నియామకం గూర్చి అడిగ్గా అధిష్ఠాన వర్గంవారుసిఫారసులను పరిశీలిస్తున్నారని చెప్పారు. తమ ఆంధ్రదేశ పర్యటనలో ప్రజా సమస్యలను కష్టనష్టాలను అవగాహన చేసుకొని, వాటికి తమ చేతనైనవిధంగా పరిష్కారానికి తోడ్పడుటమె తమ ఉద్దేశమనీ, సామ్యవాద వ్యవస్థను నెలకొల్పాలనే తమ ధ్యేయమనీ, సంస్థలోనూ దేశంలోనూ ప్రజాస్వామ్యం చక్కగా జరగటమె తమ అభిప్రాయమనీ శ్రీ రఘురామయ్య అన్నారు.

—:o:—

శ్రీ జె బి ముత్యాలరావు

లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ విప్‌గా నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—1966 సంవత్సరానికి లోకసభలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ విప్ 2విప్‌లుగా శ్రీ జె. బి. ముత్యాలరావు, శ్రీ చౌధురి రామ్ సేవకలు నియమితులైనారు.

శ్రీ ఆర్. ఎస్. దూగర్ రాజ్యసభలో పార్టీ డిప్యూటీ విప్‌గా పని చేస్తారు. శ్రీ ఆర్. ఎస్ పంజాబరి పార్లమెంటు సంప్రతింపుల సంఘంలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ విప్‌గా వ్యవహరిస్తారు.

పార్టీ నాయకురాలు శ్రీమతి ఇందిరా గాంధి తో సంప్రతించిన అనంతరంపార్టీ విప్‌విప్ శ్రీ జగన్నాథరావుపై నియామకాలు చేశారు.

తాష్కెంట్ ప్రకటనకు రాజ్యసభ ఆమోదం

ప్రపంచశాంతిని పరిరక్షించాలన్న భారత్ విధానానికి అనుగుణమని శ్రీ స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—తాష్కెంట్ ప్రకటనను నేడు రాజ్యసభ అత్యధిక మెజారిటీతో ఆమోదించింది. లోకసభ నిన్ననే దానిని ఆమోదించింది.

నేడు రాజ్యసభలో తాష్కెంట్ ప్రకటన ఆమోదించే తీర్మానంపై వోటింగ్ జరిగినప్పుడు జనసంఘ నాయకుడు శ్రీ వాజపాయి ఒక్కరే దానికి వ్యతిరేకంగా వోటు చేశారు. చర్చ సందర్భంలో తాష్కెంట్ ప్రకటనను వ్యతిరేకించిన ఎస్.ఎస్. పి. సభ్యుడు శ్రీ గౌరి మురారి తీర్మానంపై వోటింగులో పాల్గొనలేదు.

విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ దానిపై చర్చకు సమాధానమిస్తూ, తాష్కెంట్ ప్రకటన కొత్త ఆశయాలను, నూతన వాతావరణాన్ని సృజించేయగోరుతున్నదన్నారు. ప్రపంచ శాంతిని పరిరక్షించి, శాంతియుతంగా వివాదాలు పరిష్కరించుకోవాలన్న భారత కృత నిశ్చయాన్ని ఉన్నత సంప్రదాయాలను ఇది వ్యక్తం చేస్తుందనిఆయన అన్నారు.

ఈ తాష్కెంట్ ప్రకటన పెద్ద మెజారిటితో సభవారు ఆమోదించడం తనకుపరమాత్మానందం కలిగించిందని, పాకు, భారత దేశాల హృదయాలలో వాస్తవమైన పరివర్తనం ఏర్పడిందా? అన్న విషయంపై అనుమానం వ్యక్తంచేసే వారితో తనకు ఎట్టి సంఘర్షణలేదని, శ్రీ శాస్త్రి నాయకత్వాన భారత ప్రతినిధి వర్గం తాష్కెంట్ వెళ్లే ముందు ఉభయ దేశాల మధ్య వున్న సంబంధాలను, పరిస్థితులను బట్టిచూస్తే ఇలాంటి సందేహం వుండడం అవాస్తవికం ఏమీకాలేదని ఆయన అన్నారు. అప్పట్లో ఉభయ దేశాల సేనలు ఉద్రిక్త వాతావరణంలో రెండువందల గజాల దూరంలో ఒకరి కొకరు అభిముఖంగా నిలిచి వున్నారనీ, యుద్ధ విరమణ ఉల్లంఘనలు కూడా ఎక్కువగానే వున్నవని అయితే తాష్కెంట్ ప్రకటన ఈ ఉద్రిక్తతను సడలించడమే కాకుండ సేనల ఉపసంహారంలోను, నూతన వాతావరణం సృజించేయడంలోను విజయం సాధించినదనీ ఆయన అన్నారు.

విదేశాలు నెలకొన్న కారణంగా ఉభయ దేశాల మధ్య సంప్రతింపులు, శాంతి పరిరక్షణ కష్టసాధ్యమైన విషయమని అయితే సంఘర్షణను కొనసాగించడం భారత్‌కు కాని, పాకిస్తాన్‌కు కాని, ఈ ఉప ఖండంలో శాశ్వతికి కాని శ్రేయస్కరంకాదని ఆయన అన్నారు.

50 నిముషాలపాటు విదేశాంగమంత్రి చేసిన ప్రసంగానికి అడపా దడపా జనసంఘం, సంయుక్త సోషలిస్టు సభ్యులు అడ్డుతగులుతూనే వున్నారు.

తాష్కెంట్ ప్రకటనపై సంతకం చేయబానికి శ్రీ శాస్త్రిపై సోవియట్ యూనియన్ ప్రత్యక్షంగాకాని, పరోక్షంగాకాని ఒత్తిడి తెచ్చినదనటం పూర్తిగా అబద్ధమని శ్రీ స్వరణసింగ్ పేర్కొన్నారు.

ముఖ్యమైన అంశాల విషయంలో ఏమీ నష్టపోకుండానే భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య మైత్రి నెలకొల్పటానికి శ్రీ శాస్త్రి ధైర్యసాహసాలతో కృషిచేశారు అని శ్రీ స్వరణ సింగ్ అన్నారు.

ఒక్క చైనామినహా ప్రపంచంలో అన్ని దేశాలూ తాష్కెంట్ ప్రకటనపట్ల హర్షం వెలిబుచ్చాయి అని శ్రీ స్వరణసింగ్ అన్నారు.

సమస్యల పరిష్కారంలో ఏవిధమైన బలప్రయోగం జరుపబోమని తాష్కెంట్ ప్రకటనద్వారా పాకిస్తాన్ హామీయిచ్చినందున కార్గిల్, పోజీపీర్, తిత్వాల్‌ల నుండి సేనలను ఉపసంహరించినా నష్టంలేదని శ్రీ స్వరణ సింగ్ అన్నారు.

ఎన్జోనోకు మరణశిక్ష

జకర్తా, ఫిబ్రవరి 22—ఇటీవలి తిరుగుబాటులో ప్రధాన పాత్ర వహించిన ఇండోనీసియా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎన్జోకు సైనిక న్యాయస్థానం నిన్న మరణ శిక్ష విధించింది.

తెలంగాణాలో ఈనాముల రద్దు

బిల్లుకు శాసనమండలి ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, 22—1965 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణా ప్రాంతపు ఈనాముల రద్దు బిల్లు, 1966 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల సవరణ బిల్లులను రాష్ట్ర శాసన మండలి నేడు ఆమోదించింది. ఈ బిల్లులను రాష్ట్ర శాసన సభ ఈ వారమే ఆమోదించింది.

శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభాధ్యక్ష స్థానంలో వున్నారు

రెవిన్యూ మంత్రి శ్రీ నూనా రామచంద్ర రెడ్డి తెలంగాణా ప్రాంతపు ఈనాముల రద్దు బిల్లును ప్రదేశపెడుతూ, ఈ బిల్లు ప్రయోజనాలను గురించి వివరించారు. దీనిపై జరిగిన చర్చలో శ్రీయుతులు పి. నరసింగరావు, వై. సి. రంగారెడ్డి, ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు పాల్గొన్నారు.

సహకార మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రతిపాదించిన సహకార సంఘాల సవరణ బిల్లుపై శ్రీయుతులు ఘంటా కృష్ణమూర్తి, అక్కల కోటయ్య, ఎ. అప్పన్నదొర, సి. హెచ్. శంకరరావు ప్రసంగించారు.

వినియోగదారుల సహకార సంఘాలన్నింటిలోను ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం కల్పించాలని శ్రీ కూర్మాచార్యులు కోరగా, సహకార సంఘాలలో అధికారుల పర్వీసులకు భద్రత కల్పించాలని శ్రీ అప్పన్నదొర కోరారు.

తర్వాత సభ రేపటికి వాయిదా పడింది.

వియత్నాంపై వెంటనే బేషరతు చర్చలు

రష్యన్ నాయకుల తోడ్పాటుకు విల్సన్ విజ్ఞప్తి

మాస్కో, ఫిబ్రవరి 22.

వియత్నాంపై దర్పలు నిర్నిబంధంగా వెంటనే ప్రారంభం కావడానికితోడ్పడవలసిందిగా బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డు విల్సన్ నేడు సోవియెట్ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

క్రెమ్లిన్‌తో జరిగిన విందు సభలో శ్రీ విల్సన్ చేసిన ప్రసంగాన్ని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ లియొనిడ్ బ్రెజనెవ్, ప్రధాని శ్రీ అలెక్సీ కొసిగిన్‌ల కూడా విన్నారు.

పశ్చిమ జర్మనీకి అణ్వాయుధాలను సమకూర్చే విషయాన్ని గురించి శ్రీ విల్సన్ ప్రస్తావిస్తూ అణ్వాయుధం "ట్రిగ్గర్" మీద జర్మన్‌ల వ్రేలు వుండడానికి తమ దేశంలోని ఏ ప్రభుత్వమూ అంగీకరించనన్నారు.

వియత్నాం సమస్యను సైనిక మార్గాల ద్వారా పరిష్కరించరాదన్న తన అభిప్రాయంతో శ్రీ కొసిగిన్ ఏకీభవించారని శ్రీ విల్సన్ అన్నారు. "వియత్నాం ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాజకీయ పరిష్కారం వుండాలి.... అందుకు వారి వాదాన్ని తప్పక వినాలని కూడా ఆయన చెప్పినట్లు బ్రిటిష్ అధికారులు తెలియజేశారు

శాంతి సాధన సమావేశం జరిగినట్లయితే వీట్‌కాంగ్ ప్రతినిధుల వాదాన్ని కూడా వినాలని శ్రీ విల్సన్ కోరుతున్నట్లు పై ప్రకటనవల్ల అనుకోవాల్సి వస్తోంది.

అణ్వస్త్రాల దాడినుంచి అణ్వస్త్ర రహిత దేశాలకు రక్షణ యివ్వడానికి శ్రీ కోసిగిన్ ఇటీవల సంసిద్ధతను వ్యక్తంచేసినందుకు శ్రీ విల్సన్ ప్రశంసించారు. ఈ రూపకను తాము హర్షిస్తున్నామని ఆయన అన్నారు.

—:o:—

మణిపూర్‌లో శాంతి రక్షణ ఏర్పాట్లు

ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీ దినేష్‌సింగ్ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—నాగభూమిలో శాంతి పరిరక్షణకు చేసిన ఏర్పాట్లను మణిపూర్‌కు విస్తరింపజేసే అవకాశాలను గురించి ప్రభుత్వం తప్పక పరిశీలించగలదని విదేశాంగ సహాయ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

అంతకు ముందు శ్రీ ఐ. కె. గుజ్రాల్ మాట్లాడుతూ నాగభూమిలో శాంతి బృందం ఉనికి గురించి ప్రస్తావించారు. కల్లోల పరిస్థితి నెలకొని వున్న మణిపూర్‌కు కూడా అలాంటి ఏర్పాట్లను విస్తరింపజేసే అవకాశం వున్నదా అని అయన అడిగారు.

అత్యవసర పరిస్థితి తొలగింపు

లోక్‌సభలో కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—అత్యవసర పరిస్థితిని తొలగించి వేయాలని, భారత రక్షణ నిబంధనలను రద్దు చేయాలని కొంతమంది సీనియర్ కాంగ్రెస్ సభ్యులు, పలువురు ప్రతిపక్ష సభ్యులు నేడు లోకసభలో గట్టి విజ్ఞప్తిని చేశారు. మాజీ న్యాయ శాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ ఇందులో ఒకరు.

రాష్ట్రపతి ప్రసంగంపై తిరిగి నేడు చర్చ జరిగింది. వియత్నాం సమస్యను గురించి, ఆహార పరిస్థితిని గురించి కూడా సభ్యులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

శ్రీ ఎ. కె. సేన్ మాట్లాడుతూ, తాష్కెంట్‌లో కుదిరిన చరిత్రాత్మకమైన ఒప్పందం వల్లను, పరిస్థితిలో మార్పువచ్చినందువల్లను, ఇంకా అత్యవసర పరిస్థితిని కొనసాగించడం సందేహాలకు తావు యిస్తున్నదని అన్నారు. విదేశ ప్రమాదం వున్నప్పుడే రక్షణ నిబంధనలను ఉపయోగించాలని ఆయన సూచించారు.

పాలనపై పూర్తి స్వేచ్ఛను పునరుద్ధరించాలని శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ (కాంగ్రెస్) శ్రీ హెచ్. పి. మాథుర్ (కాంగ్రెస్), శ్రీ కె. మనోహరన్ (డి. ఎం. కె.), శ్రీమతి రేణూ చక్రవర్తి (కమ్యూనిస్టు), డాక్టర్ ఎల్. ఎమ్. సింఘ్వీ(ఇండిపెండెంటు), లు కోరారు

దేశంలోని ప్రస్తుత పరిస్థితిని తట్టుకొనడానికి నేర నిరోధక చట్టం చాలునని శ్రీ మాథుర్ అన్నారు. రక్షణ నిబంధనలు లేకుండా దేశీయాంగ మంత్రి స్వయాధికారం జారిచో, ఆయన పదవినుంచి వైదొలగడానికి ఇది సమయమని శ్రీ మాథుర్ తెలిపారు.

వియత్నాంలో శాంతి అవశ్యకమున్న విషయాన్ని కాంగ్రెస్, కమ్యూనిస్టు సభ్యులు నొక్కి చెప్పారు. తగు అభ్యర్థన వచ్చినట్లయితే ఉత్తర, దక్షిణ వియత్నాంలకు భారత రెడ్ క్రాస్ బృందాలను పంపాలని శ్రీ టి. సుబ్రహ్మణ్యం (కాంగ్రెస్) కోరారు.

ఆహార రంగంలో జాతీయ విధానాన్ని రూపొందించడంలో విఫలమైనందుకు కేంద్ర ప్రభుత్వాన్ని పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

—o—

సరిహద్దులో ఉద్రిక్తత తగ్గింపు

చర్యల ప్రగతిపట్ల భారత్, పాక్ సేనానుల సంతృప్తి

కలకత్తా, ఫిబ్రవరి 22 నేడు డాకాలో సమావేశమైన భారత్, పాకిస్తాన్ సేనానులు సరిహద్దులో ఉద్రిక్తత తగ్గించాలని తాము తీసుకొన్న నిర్ణయం అమలులు పురోగతిపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఇంకా చర్చలు జరిపేందుకై మార్చి చివరి వారంలో కలకత్తాలో మరొక సమావేశం జరపడానికి భారత్ తూర్పు కమాండ్ జి.ఒ.సి. లెఫ్టినెంట్ జనరల్ మానెకషా, పాకిస్తాన్ 14 వ డివిజన్ జి. ఒ. సి. మేజర్ జనరల్ ఫజల్‌ముకీమ్‌ఖాన్‌లు సమ్మతించినట్టు నేటి సాయంకాలం ఇక్కడ జారీఅయిన పత్రికా ప్రకటనలో తెలియజేయబడింది.

నేటి ఉదయం ఢాకావెళ్లిన లెఫ్టినెంట్ జనరల్ మానెకషా నేటి సాయంకాలం ఇక్కడకు తిరిగివచ్చారు. అయనవెంట తూర్పు రంగం సరిహద్దు భద్రతాదళం ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. కె. బాసు కూడా వున్నారు.

—o—

పోల్కాట్‌కు బెయిల్ నిరాకరణ

బొంబాయి, ఫిబ్రవరి 22 తమను జామీను (బెయిల్) మీద విడుదల చేయవలసిందిగా కోరుతూ, డేనియల్ వాల్కాట్, జె. సి. డోంజెలు పెట్టుకున్న దరఖాస్తులను ఇక్కడ అదనపు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ వి. ఎం. జెవోనీ త్రోసిపుచ్చుతూ, మార్చి 8 వ తేదీవరకు వారిని ఇంకా పోలీసు కస్టడీలో వుంచవలసిందిగా ఉత్తర్వు చేశారు. ఈకేసుతో సంబంధంవున్న మరికొందరుగురి జామీను పిటిషన్లను కూడా ఆయన నిరాకరించారు.

తమను పోలీసు నిర్బంధం నుంచి జైలు కస్టడికి పంపాలని వీరు చేసుకున్న విజ్ఞప్తిని కూడా ఆయన త్రోసిపుచ్చారు.

—o—

భారత్ పాక్ యుద్ధ ఖైదీల మార్పిడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—భారత్—పాక్ సరిహద్దులోని హుస్సేన్‌వాలావద్ద నేటి ఉదయం భారత్—పాకిస్తాన్‌లు యుద్ధ ఖైదీల మూడవ బృందాన్ని మార్పిడి చేసుకున్నవి.

భారత్ 21 మంది పాక్ ఖైదీలను వప్పగించగా, పాకిస్తాన్ 228మంది భారతీయులను (వారిలో 14 మంది పోలీసులు) ఒదిలివేశారు.

గుజరాత్ మెయిల్‌కు ప్రమాదం: 5గురి మృతి

బొంబాయి, ఫిబ్రవరి 22:

అహమ్మదాబాద్‌కు వెడుతున్న గుజరాత్ మెయిల్ యిక్కడికి 120 కిలోమీటర్ల దూరంలోని దహనూ రోడ్ స్టేషన్ వద్ద నేటి తెల్లవారగట్ల ప్రమాదానికి లోనులయింది ఈ ప్రమాదంలో అయిదుగురు మరణించారని, 22 మంది గాయపడ్డారని అధికార ప్రకటన వెలువడింది.

రైల్వే ప్రకటన ప్రకారం యీ ప్రమాదం వివరాలు యీ విధంగా ఉన్నాయి: బొంబాయి వెడుతున్న ఒకగూడ్సు, బొంబాయి వెడుతున్నమరో గూడ్సుబండీని దహనూరోడ్ స్టేషన్‌లో ఢీకొనడంవల్ల మొదటిగూడ్సువాగనులు కొన్ని పట్టాలు తప్పిపోయాయి. పట్టాలు తప్పిన యీ వాగనులు మీదనుంచి గుజరాత్‌మెయిల్ వెళ్లిపోయింది. ఇందువల్ల మెయిల్‌యింజన్ పట్టాలు తప్పి పడిపోయింది., కొన్నిప్రయాణికుల పెట్టెలు కూడా పట్టాలు తప్పాయి.

ప్రయాణికులకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

చనిపోయినట్లు భావించబడుతున్న పలుగురు ఉద్యోగులలోను స్టేషన్‌లోవున్న గూడ్సు రైలు డ్రయివరు, గుజరాత్ మెయిల్ డ్రయివరు, ఇద్దరు ఫైర్‌మన్‌లు ఉన్నారు గూడ్సుడ్రయివరు పేరు శ్రీ వర్మ, మెయిల్ డ్రైవరు పేరు శ్రీ పకీర్‌రాజ్. మిగిలినవారి పేర్లు శ్రీ ఫిరోజ్, శ్రీ రామన్‌లాల్, శ్రీఅగర్వాల్.

రెండవ గూడ్సు డ్రయివర్‌కు కూడా గాయాలు తగిలాయి. గాయపడిన వారినందరినీ దహనూరోడ్ పట్టణంలో గల వివిధ ఆసుపత్రులలోను చేర్చారు.

ఈ ప్రమాదం గతరాత్రి 12.15 గంటలకు జరిగింది. నేరుగా రాకపోకలు ఆగిపోయాయి.

పశ్చిమరైల్వే జనరల్‌మేనేజర్,ఇతర ఉన్నతోద్యోగులు బొంబాయి నుండి వెంటనే బయలుదేరి ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లారు.

రాష్ట్రంలోని పాకిస్తాన్ నిర్బంధితుల విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 21—తగిన సెక్యూరిటీలను ఇచ్చిన వెంటనే, 17 గురు పాకిస్తానీ నిర్బంధితులను విడుదల చేయవలసిందిగా ఉత్తరువులు చేశామని రాష్ట్ర హోం మంత్రి శ్రీ అహమ్మద్ ఆలీఖాన్, పత్రికా విలేకరులకు నేడు తెలియచేశారు.

గత సెప్టెంబరులో భారత్ పాకు సంఘర్షణ సందర్భంగా ఈ పాకిస్తానీలను నిర్బంధించటం జరిగింది. తాష్కెంటు ఒప్పందం మీదట మారిన పరిస్థితులకుఅనుగుణంగా వారి విడుదలకు ఉత్తరువులు చేయటం జరిగింది.

తాష్కెంట్ ఒప్పందం ఫలితాలు

రక్షణ మంత్రి వివరణ

గయ, ఫిబ్రవరి 22: తాష్కెంట్ ఒప్పందంవల్ల శాంతియుత వాతావరణం ఏర్పడిందనీ, భారత పాకిస్తాన్‌లు ఎంతో కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యమను అనుభవించడానికి అవసరమైన శాంతిని యీ ఒప్పందం కలిగించిందని రక్షణమంత్రి శ్రీ చవాన్ అన్నారు.

నిన్న జవహర్ నగర్ టవున్‌హాల్‌లో గయ జిల్లా పౌరమండలి సమావేశంలో శ్రీ చవాన్ మాట్లాడుతూ, తాష్కెంట్ ఒప్పందం భారత విదేశాంగవిధానానికిఅనుగుణంగానే ఉన్నదన్నారు.

భారతవిదేశాంగ విధానానికి తాష్కెంట్ ఒప్పందం విజయమనీ, ఇదిసమీప తీర్మానానికి కూడ అనుగుణంగానే ఉన్నదనీ ఆయన అన్నారు.

'వియత్నాంపై బాంబుల ప్రయోగం విరమించాలి'

హంగరీ ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—హంగరీ ప్రధాని శ్రీ గ్యూలా కల్లాయ్‌కు ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ నేటి సాయంకాలం పౌర సన్మానం చేసింది. ప్రపంచంలో ఉద్రిక్తతను సడలించడానికి వియత్నాంలో బాంబుల ప్రయోగాన్ని నిర్బంధంగా విరమించాలని శ్రీ కల్లాయ్ సూచించారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కూడా ప్రసంగించారు.

పంజాబీ సుభాసమస్య సాక్ష్యం సేకరణ పూర్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—లోకసభ వక్తవతి శ్రీ హుకుంసింగ్ నాయకత్వాన గల పార్లమెంటరీ సంఘంనేడు పంజాబీ సుబా సమస్యపై సాక్ష్యాన్ని సేకరించడం పూర్తి చేసింది.

క్రీడారంగం

సంతోష్ ట్రాఫీ ఆంధ్ర కైవసం

క్విలన్, ఫిబ్రవరి 22— నేడిక్కడ అంధ్రదేశ్, పశ్చిమబెంగాల్ జట్లమధ్య రెండవసారిగల సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ ఫైనల్స్ ఆంధ్రగెలుపొందినట్లు ఫీల్డ్ అంపైర్ ప్రకటించినది.

ఆంధ్ర జట్టు బెంగాల్‌పై 1—0 గోలు తేడాతో నెగ్గింది.

నిన్న రెండుజట్లకు మధ్య జరిగిన పోటీ 1 గోలులో డ్రా అయింది.

గత ఎనిమిది సంవత్సరాలలోనూ ఆంధ్రదేశ్‌కు సంతోష్‌ట్రాఫీ అప్పగించడం ఇదే మొదటిసారి. ఆంధ్ర మొత్తం ఆటలో సంతోష్‌ట్రాఫీ ఫైనల్స్‌కు వచ్చింది.

హిందూమహాసముద్రంలో విదేశీ స్థావరాల ఏర్పాటు

భారత్ వ్యతిరేకించినట్టు శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—హిందూ మహాసముద్రంలో విదేశీ స్థావరం ఏర్పాటుకు భారత్ వ్యతిరేకించినదని విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

"ఎక్కడైనా విదేశీ స్థావరం ఏర్పాటుకు మనం వ్యతిరేకిస్తున్నట్లు పలుసార్లు స్పష్టం చేశామని" ఆయన అన్నారు.

విదేశీ ప్రభుత్వం హిందు మహా సముద్రంలో స్థావరం ఏర్పాటు చేసే విషయంపై బ్రిటిష్ కామన్స్ సభలో చర్చ జరిగిన విషయం తనకు తెలియదని ఆయన చెప్పారు.

చైనా దురాక్రమణను ప్రతిఘటించేందుకై హిందూ మహా సముద్రంలో బ్రిటిష్ నౌకలను నుంచే విష

శ్రీశైలంలో శివరాత్రి ఉత్సవాలు

(స్వకీయ విలేఖరి)

నూర్నూపురం, ఫిబ్రవరి 20 : శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవము అత్యంత వైభవంగా జరిగింది. గత సంవత్సరములు కన్న మిన్నగ రాకపోకల సౌకర్యము లుండుటు పలన ఎప్పటికప్పుడు యాత్రికుల రద్దీ లగ్గినది. ఇప్పటివరకే శృంగేరి స్వాములచే కుంభాభిషేకములు, పునః ప్రతిష్ట జరిగి నందున నూతన కలశముల ప్రతిష్ట పంచ పాండవుల లింగముల ప్రతిష్టలు అచ్చట వేర్పడిన ఒక క్రొత్త దనము యాత్రికుల వాకర్షించాయి. వీటి ఎర్పడి ఇంచుక్కైన కమ ఏంతలేదు. శివరాత్రి సాయంకాలం మహారు 15 నిముషములు విద్యుత్‌లైట్లుపోయాయి. మిగతా కాలమంతా ఎలాంటి అంతరాయం కలుగలేదు. లింగోద్భవకాలమున మహాన్యాస పూర్వక అభిషేకములకు, అర్చనలకు రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు పి. వి. నరసింహారావు, యస్. చెంచురామానాయుడు, కేంద్ర మంత్రి వో. వి. అలగేశన్ హాజరయ్యారు. దేవస్థాన ఎక్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. సీతారామయ్యగారు యాత్రికుల ఏర్పాట్లు చేయడానికి అత్యంత శ్రద్ధ తీసుకున్నారు. దేవాదాయ కమిషనర్ శ్రీ జి. నారాయణ చెట్టి, ట్రస్టుబోర్డు అధ్యక్షులు శ్రీ పైడి లక్ష్మయ్య, ఇతర సభ్యులు జీర్ణోద్ధరణ సంఘ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి తదితర సభ్యులు హాజరయ్యారు.

నిన్న సాయంకాలం శ్రీశైలం మండి ప్రాజెక్టుకు వెళ్లే నిండు ప్రయాణికులతో ఉన్న దేవస్థానం బస్సు బోల్తా పడినను సుమారు 17 మందిగాయపడగా గాయపడటం జరిగింది.

ట్రస్టు బోర్డు అధ్యక్షులు శ్రీ పైడి లక్ష్మయ్యగారు రచించిన శ్రీ శైలీయము అను నాటకము ప్రదర్శింపబడినది. భరత నాట్య ప్రదర్శనము, కోలాటములు, భజనలు ఏర్పాటు చేయ బడినది.

మెహబూబు రాష్ట్రమునకు చెందిన బీజాపూర్ జిల్లా వాస్తవ్యులు, శ్రీ మల్లన్న గౌడు, శంకరగౌడ్ దేశాయి అనువారు సుమారు 50,000 — వెచ్చించి మల్లికార్జున స్వామికి రథము చేయించి యిచ్చుటకు పతియేటా పదరు రథోత్సవము జరుపుటకు వలయు ఖర్చుల నిమిత్తం రు.10,000—లు డిపాజిటుచేయుటకు తన నిర్ణయము "ఆంధ్రపత్రిక" విలేఖరికి తెలిపారు.

సాంస్కృతిక వ్యవహారముల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుగారు వచ్చి మల్లి కార్జునునకు అర్చనలు చేశారు.

ధర్మకర్తలసంఘ సమావేశం

మహాశివరాత్రి పర్వదినం నాడు శ్రీశైల క్షేత్ర ధర్మకర్తల సంఘం ఇక్కడ సమావేశం అధ్యక్షులు శ్రీ పైడి లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగింది. సమావేశమునకు శ్రీయుతులు మద్దూరి మబ్బారెడ్డి (యం. యల్. సి.) మేడా మబ్బయ్యచెట్టి ప్రభృతులు హాజరయ్యారు. అందు నవంబరు నుండి జనవరి వరకు అయిన జమా ఖర్చులు మోదించారు. శృంగేరి స్వాములచే నిర్మించబడిన శంకరమటమునకు స్థలమును మంజూరు చేశారు. వాణిజ్య పరిశ్రమల శాఖ క్రింద జరుగు విక్రయశాలకు స్థలమును మంజూరు చేశారు.

మరియు ప్రాజెక్టులో ఒక చర్చి, నిర్మాణమునకు సమ్మతి నీయమన్న దరఖాస్తు అనుచితమని అభిప్రాయ పడ్డారు.

రద్దీని కొంత తగ్గించుటకు బస్సు స్టాండును వేణ ప్రాంతములకు తరలించుటను పరిశీలించారు.

మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు గారు చేత వనుల విక్రయశాలకు పాయంకాలం ప్రారంభోత్సవం చేశారు.

మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీశైల మల్లికార్జున పాద పద్మిని వెలసిన శ్రీశైలం ప్రాజెక్టు డాము నిర్మాణ స్థల సమీపమున దానికి ఉనికి సమస్యయపడి, ప్రజలలో నొక ఆస్తికతను పెంపొందించుట గంగాధరుల దేవాలయము నిర్మించిన బాగుండునని మాచించిన పిదప శ్రీయుతులు రామానుజస్వామి, అనుముల రామనాథశాస్త్రి, దేవాదాయ కమిషనరు శ్రీ నారాయణచెట్టి, ధర్మకర్తల సంఘ అధ్యక్షులు శ్రీ పైడి లక్ష్మయ్య పై మూడను బంధరచారు. దీనికై నిధి సేకరణకు చర్యలు తీసుకొన నిశ్చయించారు.

మంత్రి శ్రీ నరసింహారావుగారు పత్రములు పరిశీలించారు. కలిపేద అన్నసత్రమునకు అచ్చట అన్ని కులాల వారికి అన్నదానముచేయు విషయమును తిలకించారు. అచ్చట ఒక వృద్ధ భక్తురాలు గూడెం శేషయ్యగారి తోబుట్టువు మబ్బమ్మగారు ఉదారంగ విరాళ మిచ్చిన పత్రిక భవనమును తిలకించి ఆమెను మెచ్చికొని అభినందించారు.

మంత్రి చెంచురామానాయుడు దేవస్థానాధికారుల నిర్మాణ విస్తరణకై చేసిన విజ్ఞప్తి ననుసరించి ఫారెస్టు అధికారులతో చర్చలు జరిపారు.

యాదగిరిలో బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఫిబ్రవరి 22వ తేదీనుంచి మార్చి నెల్లవ తేదీవరకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయి. 22వ తేదీన ఉత్సవాలకు అంకురార్పణ ప్రారంభమై 23న బేరిపూజ, దేవతాహ్వానము, హోమము, 24న హవనము, బలిహరణమన శేషవాహన సేవ, 26న పాన్నవాహన సేవ, 27 సింహవాహన సేవ, 28న నిత్య విధి హోమం, ముదలైన కార్యక్రమాలు ఉన్నాయి. ధార్మిక, సాహిత్య, సంగీత కవి వదులుకూడా ఏర్పాటయిన్నట్లు శ్రీ టి.వి.ఎస్. కార్య తెలుపుతున్నారు.

Printed and published for Nageswara Rao Estates Private Ltd by S. Radha Krishna at The Andhra Patrika Press Gandhinagar, Vijayawada 3 Editor: S. Kambhu Prasad phone Vijayawada 2667 2660.

రాష్ట్రవార్తలు

జాండ్రపేట హైస్కూల్ వార్షికోత్సవం

జాండ్రపేట, ఫిబ్రవరి 20— భట్ట వీరన్న బీరిక నాగయ్య హైస్కూలు చతుర్థ వార్షికోత్సవములు ఇటీవల ఇక్కడ రెండురోజులు వైభవంగా జరిగాయి.

మొదటిరోజున వీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ జనరల్ మేనేజరు శ్రీ ఎన్. వేణుగోపాల్ : తాకోత్సవంజరిపారు.సాయంత్రం సభలకు శ్రీ ధర్మవరపు సీతారామాంజనేయులు అధ్యక్షత వహించారు. గ్రామపంచాయితీ శ్రీదాసం వెంకయ్య సభను ప్రారంభించారు. పాటశాల రేడియోకు కూడ వారే ప్రారంభోత్సవం జరిపారు. ప్రదర్శన కార్యనిర్వాహణాధికారి శ్రీ కె. సోమయ్య ప్రారంభించారు. శ్రీ ప్రతాప వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రవచించారు.

రెండవరోజు తల్లిదండ్రుల సమావేశం జరిగింది. అనంతరం సభలకు శ్రీ మాచిరాజు నరసింహారావు పంతులు అధ్యక్షత వహించారు. ఉప సర్పంచ్ శ్రీ ముసిగాల జ్వాల రామయ్య; కవిరాజ శ్రీ కొండపిటి వెంకటకవి ఉపన్యసించారు.

శ్రీ మాచిరాజు నరసింహారావు పంతులు జీవిత విశేషాలను ప్రధానోపాధ్యాయులు శ్రీ బీరిక చెంచయ్య,వివరిస్తూ పాలకవర్గం తరపున వారిని నూతన వస్త్రాలతో సత్కరించారు. శ్రీ కొండపిటి వేంకటకవి, శ్రీ మాచిరాజు నరసింహారావు పంతులుకు, శ్రీ అబ్బరాజు సూర్యనారాయణగారలకు శ్రీ ధర్మవరపు సీతారామాంజనేయులు శాలువలు బహూకరించారు.

ఆట పాటలలో విజేతలకు గ్రామ సర్పంచ్ శ్రీ గొరా బత్తుని వెంకటేశ్వర్లు బహుమతులు పంచారు.

విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనములు రెండు రోజులు జరిగాయి. శ్రీ వి. జి. కృష్ణ వందన సమర్పణ చేశారు.

గట్యాడ సమితి ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం వార్షికోత్సవం

జగ్గంపురం, ఫిబ్రవరి 20 : విశాఖ జిల్లా గంట్యాడ సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం ఇటీవల గంట్యాడలో జరిగింది., గంట్యాడ సర్—పంచ్—శ్రీ మునిసాపాటి సూర్యనారాయణరాజ పతాకావిష్కరణ జరిపారు. తరువాత— సమితి సంఘ అధ్యక్షులు శ్రీ బుద్ధరాజు, నరసింహరాజు అధ్యక్షతను ప్రతినిధుల సమావేశం జరిగింది. కార్యదర్శి శ్రీ బి. ఎస్. రామమూర్తి వివేదిక సమర్పించారు. శ్రీ ఎ. నీలకంఠం ప్రసంగించారు.

వార్షికోత్సవ బహిరంగ సభ— సమితి ఉపాధ్యక్షులు శ్రీ చలుమూరి సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతను జరిగింది. బి. డి. వో. శ్రీ డి. ఎస్. శర్మ, ప్రారంభోపన్యాసం చేశారు. రాష్ట్ర ఉద్యోగుల సమిష్టి కార్యాచరణ సమితి సభ్యులు శ్రీ ఎ. సూర్యప్రకాశరావు విశాఖజిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ జి. వి. రమణయ్య, శ్రీ ఎస్, గుప్తేశ్వరరావుగారలు ప్రసంగించారు. సమితిలోని ఆదర్శోపాధ్యాయులుగా గణించి శ్రీజగ్గాం సన్యాసప్పన్న, శ్రీ త్యాడ ఈశ్వర వరప్రసాదరావుగార్లకు బహుమానాలు యిచ్చారు.

శ్రీ జయంతి రామలక్ష్మణమూర్తి వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి సహకార చేనేత సంస్థ సిబ్బంది సమావేశం

రాజమండ్రి, ఫిబ్రవరి 20— ఈ నెల 17 వ తేదీ సాయంత్రం ఇక్కడ తిరుపతి రాయ కాంగ్రెసు భవనంలో తమ సంఘాధ్యక్షులైన శ్రీ కలబర్గి రామారావు అధ్యక్షతను జరుపుకున్న అత్యవసర సమావేశంలో సహకార చేనేత కర్మాగార కార్మిక సంఘం వారు మార్చి 4 వ తేదీనుంచి సమ్మె చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వకార్మిక శాఖ ద్వారా సంప్రదింపులలో తమకోర్కెలు సాధించుకోవాలని తమ సంఘం చేసినకృషి ఫలించనందు విచారం తెలిబుచ్చారు. ఫ్యాక్టరీ యాజమాన్యం వారు ఎంత సుదీర్ఘకాలం వ్యవధికార్మిక సంఘం యిచ్చినా మంచితనంతో రాజీకి రావటానికి శ్రద్ధ చూపనందుకు విచారం వ్యక్తపరిచారు. బోనసుగురించిన విచారణలో లేబరు ఆఫీస్టాంటు కమిషనరువద్ద సాక్ష్యమిచ్చిన వారిపట్ల కక్ష ప్రదర్శింపబడిందన్నారు.

మీటరుకు 15 పైసలుమజూరీపెంచాలనీ, వార్పర్సుకూ వైండర్లకూ, 12 నుంచి 20 పైసలు పెంచాలనీ, బోనసు తక్షణమే ఇవ్వాలనీ, సెలవులు వగైరా గురించి వారి కోర్కెలు యీ తీర్మానంలో వివరించారు. (స్వ.వి)

భీమునిపట్నంలో దళపతుల శిక్షణ శిబిరం

భీమునిపట్నం, ఫిబ్రవరి 20 : భీమునిపట్నం పంచాయితీ సమితి ఆధ్వర్యాన సమితికి చెందిన 32 మంది గ్రామీణ స్వచ్ఛంద దళపతులకు సమితి ఆవరణలో ఇటీవల శిక్షణశిబిరము నిర్వహింపబడినది.

ఈ సందర్భముతో శ్రీ కె. వీరభద్రస్వామి జాతీయ పతాకం ఎగురవేశారు. సమితి అధ్యక్షులు శ్రీ రాజాపాత్రి పద్మనాభరాజు శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. 5 రోజులు జరిగిన ఈ కార్యక్రమములోవ్యాయామ శిక్షణలోపాటు ప్రథమ చికిత్స, కుటుంబ నియంత్రణ, వ్యవసాయం, పశుపోషణ, సహకారం, విద్య మొదలుగాగల అన్ని రంగాలలోను శిక్షణ ఇచ్చారు. బి.డి. వో. గారితో 32 మంది దళపతులకు యోగ్యతా పత్రములు పంచబడినవి.

—:o:—

హైదరాబాదు, ఫిబ్రవరి 22: గుంటూరు ఆర్టిస్టు కమిషనర్ (సి. టి.) కు తెలుగు నెలలు పెంపు మంజూరు అయింది,

పుల్లేటికుర్రు హైస్కూల్ భవనం శంకుస్థాపన

అంబాజీపేట, ఫిబ్రవరి 21 : పాత గన్నవరం సమితిలోని పుల్లేటికుర్రు గ్రామంలో, జిల్లాపరిషత్తు హైస్కూలులో రు. 30 వేల ఖర్చుతో నిర్మించనున్న పాటశాల నూతన భవనానికి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణరావు ఈ ఈ నెల 8వ తేది సాయంత్రం వేదోక్తంగా శంకుస్థాపన చేశారు.

పాటశాల భవనానికి శ్రీ బచ్చు శ్రీరామమూర్తి రు. 3,000 విరాళంగా ఇచ్చారు. మిగతా రు. 27,000 జిల్లాపరిషత్ భరిస్తుంది.

పాటశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ చొక్కా సుబ్బారావు, కార్యదర్శి శ్రీ పక్కలంక కైలాసనాథ శర్మ స్వాగతమిచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శాసనమండలిసభ్యుడు శ్రీ రుద్రరాజురామలింగరాజు అధ్యక్షత వహించారు. శ్రీ మంత్రి ప్రగడ సుబ్బారావుపత్రాలను వేదికపైకి ఆహ్వానించారు. శ్రీ కైలాసనాథశర్మ స్వాగతమిచ్చి పూలమాలలు వేశారు.

కొత్తపేటతాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ.వి.కె. సోమయాజులు పరిచయ ప్రసంగం చేశారు.

పాటశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వేదూరి సూర్యనారాయణ ఉపాధ్యాయుల తరపున స్వాగతపత్రాన్ని, పాలకవర్గ కార్యదర్శి శ్రీ పక్కలంక కైలాసనాథశర్మ వినతిపత్రాన్ని సమర్పించారు.

శాసనసభ్యుడు శ్రీ గణేశ్వరరావు, సమితి అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణమూర్తి ప్రసంగించారు.

సభాధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రసంగించిన అనంతరం, శ్రీ మంత్రి ప్రగడ సుబ్బారావు వందనసమర్పణ చేశారు.

ఈ ఉత్సవం జయప్రదమగుటలో గ్రామస్థులు కార్యకర్త శ్రీ కంఠిగిరి సూర్యనారాయణ చక్కని ఏర్పాట్లుచేశారు. (స్వ.వి.)

రాజమండ్రిలో భీమాసంస్థ ఉద్యోగుల సంఘం ఎన్నిక

రాజమండ్రి, ఫిబ్రవరి 20 : భారత భీమా సంస్థ ఉద్యోగుల సంఘము, రాజమండ్రి శాఖ దశమ వార్షికసమావేశములో, ఈ క్రింది కార్యనిర్వాహకులను రాబోయే సంవత్సరానికి ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు : శ్రీ జి. ఎస్. జి. కృష్ణారావు, కార్యదర్శి : శ్రీ కె. కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి : శ్రీ జి. బి. పాపమంతరావు, కోశాధికారి : శ్రీ సి. ఆర్. జె. రావు, పర్వ శ్రీ జి. సి. సైదయ్య, ఎన్. వి. శ్రీనివాసరావు, బి. అర్జున బెహరా సభ్యులు (స్వ.వి.)

బందరులో నాటకప్రదర్శన

బందరు, ఫిబ్రవరి 20 : కాళిఖానుపేట రామాలయం సహాయార్థం ఆరుణోదయ నాట్య మండలివారు 'త్యాగధనులు'అనే పౌరాణికనాటకం బుధ్వాలుపేట హాలులో ప్రదర్శించారు. శ్రీ వై. రామ్మోహనరావు రచించిన ఈ నాటకంలో గురవయ్య పాత్రధారి కె. పద్మనాభరావు ప్రథమ బహుమతి లభించింది. (స్వ.వి.)

* * *

బియ్యం కిలో 67 పైసలకే అమ్మవలసినదే కిలో 81 పైసలువంతున అమ్మినందుకు 75 వేతీసం కక్కడ ఒక చిల్లర బియ్యం వ్యాపారిని ప్రత్యేక సి. ఐ. డి. సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. నరసింగరావు అరెస్టు చేశారు (స్వ.వి.)

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.]
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.

గురువారం; ఫిబ్రవరి 24

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 హెచ్.ఎస్. గురురాజారావ్ 7.45 సంగీత శిక్షణ 8.15 సంకీర్తనం 8.30 విజయవాడ వార్తలు.

మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 2.01 సుగమసంగీత 2.20 పన్నాలాల్ ఘోష్.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడ వార్తలు 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 దీక్షి 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 చతురంగం 7.45 రాగం, తానం, పల్లవి 8.40 కుమార గంధర్వ 9.30 అ.భా.సం. కార్యక్రమము 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (355.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 5.30 నుండి రా. 9.30 వరకు

ఉ. 6.30 ఎ వ 8.00 ఎ వరకు.
మ. 11.45 ఎ వరకు 1.00 హెచ్.ఎస్. గురురాజారావ్ 1.30 ఎ వరకు.
సా. 5.30 ఎ వరకు 7.15 ఎ వరకు 8.30 వాద్యగోష్ఠి 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 సంగీత శిక్షణ 7.45 సంగీత కార్యక్రమము 10.35 జనగణమన.

స్వరం 8.30 కోకా సత్యవతి.

మ. 11.45 పాటశాలలకు 12.05 గానసుధ 12.15 వార్తలు—వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 నాదస్వరం.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 6.05 వాద్యబృందం 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 చతురంగం 7.45 రాగం, తానం, పల్లవి 8.40 ఫిల్మ్ సంగీతం 9.30 అ.భా.సం. కార్యక్రమము 10.35 జనగణమన.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.05 సుమిత్రా రత్నం 6.45 తుదిప్పాడగల్ 7.00 వీణ: గోటువాద్యం 7.15 త.వా. 7.30 సంగీత మృతం 8.15 రాగం, తానం, పల్లవి 9.15 వి. రంగనాయకి 10.00 ఎన్. సురభి 10.30 మధురగీతం.

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 పాటశాలలకు 1.00 సుమిత్రా రత్నం 1.40 వాద్యగోష్ఠి 2.00 త.వా.

సా. 5.30 జయాకృష్ణన్ 6.20 మధురగీతం 6.45 పాడుకాట్టు పణి 7.00 చిత్రగానం 7.15 త.వా. 7.30 వ్యవసాయ దారులకు 8.00 శ్రీరంగం రంగనాథన్ 9.15 ఇళైజ్ఞర్‌మణి 9.30 నాటక సప్తాహం 10.30 చిత్రగానం 11.00 పాశ్చాత్య సంగీతం 12.00 జనగణమన.

మద్రాస్-బి

(211.3 మీటర్లు)

ఉ. 6.00 ఎ వరకు 7.15 సంగీతమంజరి 7.30 ఎ వరకు.

మ. 12.00 ఎ వరకు 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మహిళామండలి.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరకు 6.20 వాణిజ్య వార్తలు 6.40 జయాకృష్ణన్ 7.15 సుహాసిని 7.30 గీతమాలిక 8.15 అంజలి 9.10 అ.భా.సం. కార్యక్రమము 10.35 జనగణమన.

పైచిత్రంలో విశాఖపట్నంలోని పోలార్ స్టార్ థియేటిక్ క్లబ్ సభ్యులను చూడగలరు. ఈ క్లబ్ బల్లా క్రీడా సంఘంవారు నిర్వహించిన ఛాంపియన్ ఇన్ పోటీలో ఛాంపియన్‌షిప్ చుట్టగొన్నది. కూర్చున్నవారు [ఎడమనుంచి కుడికి] ఎం. వో. మూర్తి, డి. చిట్టిబాబు, కె. వి. రమణమూర్తి, జి. చిన్నయ్య, ఎం. సూర్యనారాయణ, పి. ఎస్. ఎస్. రాజు. నిల్చున్నవారు [ఎడమనుంచి కుడికి] బి దాజీ, బుజ్జీరావు, అరుణాచలం, పి. అప్పారావు, బి. వి. అప్పారావు పాత్రుడు

28నుంచి జూడిషియల్ మేజిస్ట్రేటు కోర్టులరద్దు

మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టుల ఏర్పాటుకు ఉత్తర్వుల జారీ

మచిలీపట్నం, ఫిబ్రవరి 21 : జ్యుడిషియల్ సబ్ మేజిస్ట్రేటు కోర్టులను ఎత్తివేసి తర్వాత కొత్తగా ఏర్పాటు చేయబోయే సివిల్ కోర్టులకు సంబంధించి జిల్లాకోర్టుకు ఉత్తర్వులు వచ్చాయి.

ఈ ఉత్తర్వులను అనుసరించి, కృష్ణా జిల్లాలో 11 జ్యుడిషియల్ సబ్ మేజిస్ట్రేట్ కోర్టులు ఫిబ్రవరి 28 నుంచి రద్దవుతాయి. మార్చి 1వ తేదీ ఉదయంనుంచి 15 మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులు ఏర్పాటవుతాయి. ఇవి విజయవాడ, మచిలీపట్నం, గుడివాడలలోను, నందిగామ, జగ్గయ్యపేటకు కలిపి ఒకటి, నూజివీడు, తిరువూరులకు కలిపి ఒకటి, కైకలూరు దివి ప్రాంతాలలో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటవుతాయి.

జిల్లాలలో తాత్కాలిక యువజన కాంగ్రెస్ సంఘాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : తూర్పు వివిధ జిల్లాలలో పర్యటించి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో సంప్రదింపులు జరిపిన ఆనంతరం ప్రస్తుతం ఉన్న జిల్లా సంఘాల స్థానంలో తాత్కాలిక సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ పి. గోవర్ధనరెడ్డి చెప్పారు.

నూనెవిత్తులకేంద్రసంఘ వార్షిక సమావేశం

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : నూనె విత్తుల కేంద్ర సంఘ వార్షిక సర్వసభ్య సమావేశం యీ నెల 25న హైదరాబాదులో జరుగుతుంది. భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి. పి. లాల్ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

గుత్తస్వామ్య నిరోధంపై త్వరలో ప్రభుత్వ నిర్ణయం

లోక్‌సభలో న్యాయశాఖా మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: గుత్త స్వామ్య నిరోధానికి సంబంధించిన నివేదిక ప్రస్తుత పరిశీలనలో ఉన్నదని కొలది వారాలలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని న్యాయ శాఖ మంత్రి జి. ఎస్. పఠకు నేడు లోకసభలో చెప్పారు.

కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్షాల సభ్యులు దేశంలో గుత్తస్వామ్యం బాగా పెరిగిపోతున్నదనీ ఆందోళన వెలిబుచ్చుతూ, ప్రభుత్వం ఈ దోరణులను అరికట్టడానికి శీఘ్రమే చర్య తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వం ఇది అతిజరూరు అయిన విషయంగా పరిగణిస్తున్నారని, సాధ్యమైనంత త్వరలో ఒక నిర్ణయానికి రావ్రయత్నిస్తోందని, నివేదికపై పరిశీలన పూర్తి కాగానే శాసనరీత్యా సవరణ తీసుకోవలసిన చర్య ఏమిటో నిర్ధారణ చేస్తుందని న్యాయశాఖ మంత్రి హామీ ఇచ్చారు.

ఈ నివేదిక పరిశీలనలో ఆర్థిక శాఖ కార్యకర్తల సంఘం సహాయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని, ఈ పరిశీలన పూర్తి అయిన తరువాత మంత్రివర్గం పరిశీలిస్తుందని శ్రీ పఠకు వెల్లడించారు.

ఇక ముందు గుత్త స్వామ్యాన్ని అదుపులో పెట్టగలమని ప్రభుత్వం ఏలాంటి హామీ లివ్వగలదు అని కాంగ్రెస్ సభ్యుడు బిభూతి మిశ్రా ప్రశ్నించారు.

ప్రభుత్వం హామీ లివ్వడమనే ప్రశ్న లేదు. రాజ్యాంగం కావలసినన్ని హామీలున్నాయి. అంచేతనే. వాటిని అమలు జరపడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అని మంత్రి జవాబిచ్చారు.

ఈ నివేదిక పరిశీలనలో ప్రభుత్వం గుత్త స్వామ్యం వైపు పూర్తిగా మొగ్గిన మెజారిటీ అభిప్రాయాన్నే ఆలోచనలోకి తీసుకుంటున్నదా, లేక ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే మైనారిటీవివేదికను కూడా ఆలోచనలోకి తీసుకుంటున్నదా అని భగవత్ ఝా ఆజాద్ అడిగారు.

ఉభయ నివేదికలలోని మంచి చెడులను సాకల్యంగా పరిశీలించిన మీదటే ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందని మంత్రి సమాధాన మిచ్చారు. వాసుదేవన్ నాయర్ ప్రశ్నకు జవాబుగా "అవసరమైతే ఈ నివేదిక మీద తాత్కాలిక చర్య తీసుకో బడుతుంద"ని కూడా ఆయన చెప్పారు.

టి.టి.కె.రాజీనామా

ఇందిర ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

వించి "హనేవీరాం ఇంటి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వు ననుసరించి సోదా చేయించిన తర్వాత, ఉన్నత ప్రభుత్వ వర్గాలలో కొంత గొడవ జరిగిన మాట నిజంకాదా? అని ప్రశ్నించారు.

శాంతిప్రసాద్ జైన్, మరికొందరు వ్యాపారస్తులు కృష్ణమూచారి తమకు తగినన్ని సదుపాయాలు కల్పించడం లేదన్న వైఖరితో, ఆయనపై దుష్ప్రచారోద్యమం సాగించారు. తమ చెప్పుచేతల్లో ఉండి తమకు కావలసినవి చేసిపెట్ట గల వ్యక్తి వాళ్లకు కావాలి. ఇదంతా ప్రధానమంత్రికి తెలుసునా? అని శ్రీ భూపేష్‌గుప్తా అడిగారు.

ఇది అన్యాయదేశంగా ఇప్పటి ఆర్థిక మంత్రివిసిండిచడంగా ఉంది. ఈ ప్రశ్నకు రికార్డుల నుంచి తొలగించాలి అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. పి. సిన్హా అభ్యంతరం చెప్పారు.

సభాధ్యక్షులు : ఏది ఆనుమతించాలో నాకు తెలుసు, ప్రశ్న వేయవచ్చు, దానికి జవాబు ఇవ్వవచ్చు.

అయితే జవాబు ఏమీలేదు., ఇంతలో చంద్రశేఖర్ మరో ప్రశ్న అడగబూనికోలేచారు.

కృష్ణమూచారిని ఏర్పాటు మంత్రివర్గంలోకి తీసుకోవ వచ్చే ఆలోచన ఏమైనా ఉందా అని శ్రీ వాజపేయీ అడగ్గా సభ్యులు గొల్లున నవ్వారు.

సభాధ్యక్షుడు ప్రధానమంత్రిని ఉద్దేశించి ఈ ప్రశ్నకు మీరు జవాబు ఇవ్వనక్కర్లేదు అన్నారు.

శ్రీ కృష్ణమూచారిపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తు చేయించవలసిన అవసరం ఉందా? అని స్వర్గీయులైన ప్రధాని శాస్త్రి ప్రధాన న్యాయమూర్తిని అడిగారా ? ప్రధాన న్యాయమూర్తి ఏదైనా అభిప్రాయం చెప్పారా ? అని వి. ఎం. చోడియా ప్రశ్నించారు.

శ్రీమతి గాంధి : ఈ ఆరోపణవిషయాన్ని ప్రధాన న్యాయమూర్తికి నివేదించడానికి ఒప్పుకోనందున (కృష్ణమూచారి) ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయం కోసం వ్రాయవలసిన అవసరం ఏమీ కలుగలేదు.

కృష్ణమూచారిపై ఆరోపణరతో రాష్ట్రపతి సమర్పించిన విజ్ఞాపనకు సంబంధించి, ఆ ఆరోపణలను ఫలానా విధంగా దర్యాప్తు చేయించాలని కూడా మాజీ ప్రధాని శ్రీ శాస్త్రి ఏదైనా ప్రతిపాదన చేశారా? అయితే అది ఎటువంటి ప్రతిపాదన, దానిపై శ్రీ కృష్ణమూచారి ఏమన్నారో తెలుపవలసిందిగా కోరుతూ భూపేష్‌గుప్తా అనబడు ప్రశ్న వేశారు.

ఇందుకు సమాధానంగా ప్రధానమంత్రి సంక్షిప్తమైన ప్రకటనను సభవారికి అందచేశారు. 1965 డిసెంబర్ 29 న స్వర్గీయ ప్రధాని శాస్త్రి కృష్ణమూచారికి వ్రాసిన లేఖలో అసలు ఏదైనా కేసు ఉన్నట్లు స్థూలంగా కన్పించనిదే, దర్యాప్తు జరిపించవలసిన అవసరం తనకు లేదని, కనుక అసలు విచారణ అవసరమా కాదా మరొక నిస్పాక్షికులైన వ్యక్తిని అడిగి తెలుసుకుంటానని ఇందుకు సంబంధించిన కాగితాలన్నీ పరిశీలించి అంతరంగికంగా అభిప్రాయాలు తెలుపడం కోసం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని అడుగుతానని సూచించారు. అయితే స్వర్గీయ ప్రధాని సంకల్పించిన ఈ చర్య తప్పు అని కృష్ణమూచారి అభిప్రాయపడి అర్థికమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు అని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

హంగేరీ ప్రధానిలో ఇందిర చర్చలు

త్వరలో సంయుక్త ప్రకటన సంభవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : ప్రధాని ఇందిర, హంగేరి ప్రధాన మంత్రి శ్రీ జ. కల్దాయ్ మధ్య నేడు 50 నిమిషాల చర్చ జరిగిన అనంతరం చైనా నేటి చర్చనీయాంశాలలో ముఖ్యమైనదిగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రధానుల మధ్య చర్చలు నేటితో ముగిశాయి.

సంయుక్